


# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

ఈనెల 30 లోపు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి

భూభారతి తో భూ సమస్యల పరిష్కారం


వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

16వ పేజీలో..

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 23, ఏప్రిల్ 2025 16 పేజీలు





# ప్రజల చెంతకు.. ప్రభుత్వం

భూ భారతితో సమస్యలకు పరిష్కారం

- ప్రభుత్వ భూములు ఆక్రమించితే ఎంతటి వారినైనా వదిలిపెట్టం
- పైలట్ ప్రాజెక్ట్ గా మండలానికి ఒక గ్రామం ఎంపిక...
- భూమికి భద్రత కల్పించనున్న భూ భారతి
- త్వరలో 6 వేల సర్వేర్ పోస్టులను భర్తీ చేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

భువనగిరి ,ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

ఎన్నో ఏళ్లుగా లక్షలల్లో పేరుకు పోయిన భూ సమస్యలకు భూభారతి చట్టంతో పరిష్కారం లభించనున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి(ఆర్ ఓ ఆర్)చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

2 లో..



# ఇంటర్ ఫలితాల్లో.. బాలికలదే హవా



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో మరోసారి బాలికల హవా కొనసాగింది. ప్రతి సంవత్సరం ఫలితాల్లో బాలికలే ముందుంటున్నారు. మంగళవారము హైదరాబాదులో ఇంటర్ వార్షిక పరీక్షా ఫలితాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇంటర్ బోర్డు అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రథమ సంవత్సరం జనరల్ కోర్సుల్లో 66. 89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా ద్వితీయ సంవత్సరంలో 71.37!! ఉత్తీర్ణత సాధించారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే జనరల్, వృత్తి విద్యా కోర్సుల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. వృత్తి విద్యా కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో 57.68!! మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా ద్వితీయ సంవత్సరం

2 లో..

- సూర్యాపేట జిల్లాలో 67. 18
- ఉత్తీర్ణత యాదాద్రి భువనగిరి జిల్లాలో 69.15 ఉత్తీర్ణత
- నల్లగొండ జిల్లాలో 68. 84 ఉత్తీర్ణత
- వృత్తి విద్యా కోర్సుల్లో సైతం మెరుగైన ఫలితాలు సాధన


# ఏసీబీ దాడులతో.. అవినీతి అధికారుల గుండెల్లో గుబులు

- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 15 నెలల్లో 20 కేసులు నమోదు
- హుజూర్నగర్ నియోజకవర్గంపై ఏసీబీ డేగ కన్ను.....?
- కృష్ణపట్టే ప్రాంత అధికారులపై అధిక ఆరోపణలు......?
- రెవిన్యూ, పోలీస్ అధికారులే టార్గెట్.....?
- చింతలపాలెం సంఘటనతో అంతా అప్రమత్తం

హుజూర్నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త

ఏసీబీ అధికారులు వరుసగా చేస్తున్న దాడులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.. ఏసీబీ నిర్వహిస్తున్న దాడులు అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ఈరోజు ఎక్కడ, ఏ ప్రాంతం, ఏ శాఖ నుంచి ఏసీబీ అధికారులకు ట్రాప్ అయినట్లు వినవలసి వస్తుందోనని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.... ఇటీవల ఏసీబీ అధికారులు ముమ్మరంగా దాడులు చేస్తుండడం అధికారుల్లో దడ పుట్టిస్తుందనే విషయంలో సందేహం లేదు..... ఇటీవల హుజూర్నగర్ నియోజకవర్గం లోని చింతలపాలెం ఎస్సై ఏసీబీ దాడుల్లో ట్రాప్ కావడం సంచలనం సృష్టించింది.... దీంతో హుజూర్నగర్ నియోజకవర్గం

2 లో..



# భూ భారతితో భూ సమస్యల పరిష్కారం : జిల్లా కలెక్టర్ హన్మంతారావు

చౌటుప్పల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

భూ భారతి చట్టంతో భూ సమస్యలను పరిష్కాం అవుతాయని జిల్లా కలెక్టర్ హనుమంతారావు అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ శేఖర్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో పరిష్కారం కాని భూ సమస్యలు నేడు భూ భారతితో పరిష్కారం అయ్యేలా ప్రజా ప్రభుత్వం నూతన చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇక నుంచి

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

(మొదటి పేజీ తరువాయి..)

వృత్తి విద్యా కోర్సుల్లో 67.44 శాతం మంది విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరం ఫలితాలతో పోలిస్తే ఈ ఏడాది వృత్తి విద్యా కోర్సుల్లో కూడా కొంత శాతం ఫలితాలు పెరిగాయి. సూర్యాపేట జిల్లాలో రెగ్యులర్ జనరల్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో 2,801 మంది బాలురు పరీక్షలు రాయగా 1618 మంది ఉత్తీర్ణత సాధించి 57.77!! ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 3351 మంది పరీక్షలు రాయగా 2515 మంది ఉత్తీర్ణులై 75.05!! ఫలితాలు సాధించారు. జిల్లా వ్యాప్తంగా 6,152 మంది పరీక్షలు రాయగా 4133 మంది ఉత్తీర్ణులై 67. 18!! ఉత్తీర్ణత సాధించారు. సూర్యాపేట జిల్లాలో ఫలితాల శాతాన్ని పరిశీలిస్తే బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1939 మంది బాలురు పరీక్షలు రాయగా 1173 మంది ఉత్తీర్ణులై 60. 50!! ఉత్తీర్ణత సాధించారు. 2310 మంది బాలికలు పరీక్షలు రాయగా 1765 మంది ఉత్తీర్ణులై 76. 41!! ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా 4249 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 2,938 మంది ఉత్తీర్ణులై 69. 15!! ఉత్తీర్ణత సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ కోర్సుల్లో బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. నల్లగొండ జిల్లాలో 5006 మంది బాలురు పరీక్షలకు హాజరుకాగా 3052 మంది ఉత్తీర్ణులయ్యారు. 60. 97!! ఉత్తీర్ణత సాధించారు. 5951 మంది బాలికలు పరీక్షలు రాయగా 4491 మంది ఉత్తీర్ లై 75. 47!! ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 10,957 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 7543 మంది ఉత్తీనులై 68. 84!! ఉత్తీర్ణత సాధించారు. నల్గొండ జిల్లాలో కూడా ద్వితీయ సంవత్సరం జనరల్ కోర్సుల్లో బాలికలే ఎక్కువ శాతం పాసయ్యారు. ఇక వృత్తి విద్యా కోర్సుల విషయానికొస్తే సూర్యాపేట జిల్లాలో 1366 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 850 మంది విద్యార్థులు ఉత్తీర్ణై 62.23!! ఉత్తీర్ణత సాధించారు. 801 మంది బాలురు పరీక్షకు హాజరు కాగా 386 మంది ఉత్తీర్ణులై 48.19 శాతం ఉత్తీర్ణత సాధించారు. 565 మంది బాలికలు పరీక్షలు రాయగా 464 మంది పూర్తినులై 82.12!! ఉత్తీర్ణత సాధించారు. నల్లగొండ జిల్లాలో ద్వితీయ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల్లో బాలురు 57.17!! బాలికలు 85. 41!! ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 2035 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 1417 మంది ఉత్తీనులై 69. 63!! ఉత్తీర్ణత సాధించారు. నల్లగొండ జిల్లాలో కూడా వృత్తి విద్యా కోర్సుల్లో బాలికల ఉత్తీర్ణత శాతమే అధికంగా ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ద్వితీయ సంవత్సరము వృత్తి విద్యా కోర్సుల్లో బాలురు 44.07!! ఉత్తీర్ణత సాధించగా బాలికలు 81. 23 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 1281 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 818 మంది ఉత్తీనులై 63. 86!! ఉత్తీర్ణత సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా ద్వితీయ సంవత్సరము వృత్తి విద్యా కోర్సుల్లో బాలికలదే ఎక్కువ ఉత్తీర్ణత శాతం ఉంది. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ కోర్సుల్లో సూర్యాపేట జిల్లాలో బాలురు 2878 మంది పరీక్షలకు హాజరు కాగా 1329 మంది పాసై 46. 18!! ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 351 మంది పరీక్షలు రాయగా 2,284 మంది ఉత్తీర్ లై 65.05!! ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరంలో 6389 మంది విద్యార్థులు పరీక్షలకు రాయగా 3613 మంది ఉత్తీనులై 56. 55!! ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో కూడా బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో బాలురు 2183 మంది పరీక్షలు రాయగా 1217 మంది ఉత్తీనులై 55 75!! ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 2,453 మంది పరీక్షలు రాయగా 1651 మంది ఉత్తీర్ణులై 67. 31!! ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా 4636 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 2868మంది ఉత్తీనులై 61.86!! ఉత్తీర్ణత సాధించారు. భువనగిరి జిల్లాలో కూడా ప్రథమ సంవత్సరంలో బాలికల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉంది. నల్లగొండ జిల్లాలో బాలురు 5452 మంది పరీక్షలు రాయగా 269 మంది ఉత్తీనులై 49.50 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 6242 మంది పరీక్షలు రాయగా 4082 మంది ఉత్తీనులై 65. 40!! ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 11, 694 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6781 మంది ఉత్తీనులై 57.99!! ఉత్తీర్ణత సాధించారు. నల్గొండ జిల్లాలో కూడా బాలికల ఉత్తీర్ణత శాతం అధికంగా నమోదు అయింది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము వృత్తి విద్యా కోర్సుల్లో సూర్యాపేట జిల్లాలో బాలురు 38.40!! ఉత్తీర్ణులు కాగా బాలికలు 64.62 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా 1679 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల్లో పరీక్షలు రాయగా 807 మంది ఉత్తీనులై 48.06!! ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ కూడా బాలికలు ఎక్కువ మంది ఉత్తీర్ణులయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బాలురు 30.32!! ఉత్తీర్ణత సాధించగా బాలికలు 68.19 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లావ్యాప్తంగా 1572 మంది పరీక్షలు రాయగా 766 మంది ఉత్తీర్ణులై 48.73!! ఉత్తీర్ణత సాధించారు. నల్లగొండ జిల్లాలో బాలురు 36.62!! బాలికలు 67.29 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 2283 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 1150 మంది ఉత్తీనులై 50.37!! ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 5 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 10 వరకు జవాబు పత్రాల మూల్యాంకనము పూర్తిగా వించి ఫలితాలను విడుదల చేశారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికపై జవాబు పత్రాల మూల్యాంకనాన్ని పూర్తిగా వించి ఫలితాలను విడుదల చేశారు.

## ప్రజల చెంతకు ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...భూ భారతి చట్టాన్ని పటిష్టంగా అమలు పరిచేందుకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మినహాయించగా మిగిలిన 32 జిల్లాలలో 4జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసామని, ఆయా జిల్లాలలో జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూ భారతి (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టం అమలు చేస్తున్నామన్నారు.2025, మే 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మిగతా 28 జిల్లాలోనూ జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు పరుస్తామన్నారు.గతంలో సాదా బైనామాకింద లక్షల మంది ప్రజలు నుంచి దరఖాస్తు స్వీకరించిన ధరణి పోర్టల్ లో పరిష్కరించే అవకాశం లేకపోవడంతో కోర్ట్ కూడా ఏమీ చేయలేకపోయిందని అన్నారు. ధరణి క్రింద స్వీకరించిన పరిష్కారం కాని 9.26 లక్షల దరఖాస్తులను భూభారతి లో పరిష్కరిస్తామన్నారు. కబ్జా కు గురైన ప్రభుత్వ రెవెన్యూ, ఫారెస్ట్, భూదాన్,వక్ఫ్, దేవాదాయ భూములపై పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందించవచ్చునని, ఆక్రమించిన వారు ఎవరైనా విడిచిపెట్టే ప్రసక్తి లేదని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు 10లక్షల వరకు వైద్య సదుపాయాలు, 200 వాట్స్ ఉచిత విద్యుత్, 500 రూలకే వంటగ్యాస్ సిలిండర్, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం తో పాటు 6వేల కోట్లు వెచ్చించి ధనికులతో సమానంగా నిరుపేదలు కూడా సన్నబియ్యం తో కడుపునిండా భోజనం చేయాలని గొప్ప ఉద్దేశ్యం తో సన్నాలు పండించిన రైతులకు బోనస్ గా 500 రూ.లు బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. శిథిలావస్థకు చేరుకున్న తహశీల్దార్ కార్యాలయాల నివేదిక ఇవ్వాలన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు కోరిక మేరకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానన్నారు.ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు.

భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు.

సమస్య జటిలం అయితే ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహ భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు.

భూ సమ స్యలు ఇకపై ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు, అదనపు కలెక్టర్(రెవెన్యూ)జి.వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తీ, భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, ఆర్డీఓ లు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## "ఏసీబీ" దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో గుబులు

(మొదటి పేజీ తరువాయి..)

పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరూ ఒక్కసారిగా ఈ సంఘటనతో ఉలిక్కిపడ్డారు. అంతేకాక హుజూర్నగర్ నియోజకవర్గం పై అధికారులు డేగ కన్ను వేశారన్న ప్రచారం జరుగుతుంది.. ప్రధానంగా నియోజకవర్గం లోని కృష్ణపట్టే ప్రాంతం లోని మండలాల అధికారులపై అధికంగా ఆరోపణలు వస్తున్నట్లు సమాచారం.. చింతలపాలెం మండలంలో ఏసీబీ దాడులు జరగడంతో నియోజకవర్గంలోని మఠంపల్లి, గరిడేపల్లి, పాలకవీడు మండలాల్లో కూడా వివిధ శాఖల కార్యాలయాల వద్ద ఏసీబీ అధికారులు రెక్కి నిర్వహించారన్న పుకార్లు వినపడుతున్నాయి. ఏ శాఖ కార్యాలయంలో నైనా అధికారులు కలిసి మాట్లాడుకుంటున్న సమయంలో ఏసీబీ దాడుల విషయమే మాట్లాడటం, అంతేకాక ప్రజల్లో కూడా విపరీతంగా ఏసీబీ దాడులపై చర్చ జరుగుతుండడంతో ఇవన్నీ వాస్తవమేనా.....? కాదా...? అనే విషయం పక్కకు పెడితే అన్ని శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడికక్కడ, ఎవరికి వారు అప్రమత్తం అవుతున్నారనేది వాస్తవం...... చింతలపాలెం సంఘటన మరవకముందే ఈనెల 15వ తేదీన తుంగతుర్తి పట్టణంలోని ఎస్సీ ఎస్టీ హాస్టల్లో దాడులు నిర్వహించడంతో ప్రభుత్వ ఉద్యోగస్తులు కంగు తిన్నారు..... ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు కేవలం నాలుగు నెలల వ్యవధిలో ఏసీబీ అధికారులు వివిధ శాఖలోని ఆరుగురు అధికారులను ట్రాప్ చేసి కేసులు నమోదు చేయటం గమనార్హం....2024 జనవరి నెల నుంచి 15 నెలల వ్యవధిలో ఇప్పటివరకు వివిధ శాఖల్లో ఏసీబీ నిర్వహించిన దాడుల్లో 20 మందిపై కేసులు నమోదయ్యాయి. గత ఏడాది నిర్వహించిన దాడుల్లో నకిరేకల్ ఎమ్మార్వో ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్, యాదాద్రి జిల్లాలో జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి, తిప్పర్తి లోని వెల్ఫేర్ హాస్టల్ అధికారి, నల్గొండ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో అధికారి ఒకరు, హుజూర్నగర్ పట్టణంలో పంచాయతీరాజ్ ఏఈ, మోత్కూర్ లో పంచాయతీ కార్యదర్శి, నల్గొండ పట్టణంలో డ్రగ్ ఇన్స్పెక్టర్, చింతపల్లి మండలంలో గ్రేడ్ 2 కరెంట్ లైన్ మెన్, సూర్యాపేట జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్టర్ తో పాటు ఇద్దరు డాక్యుమెంట్ రైటర్స్, జిల్లా ఫిషరీస్ అధికారి డి ఎఫ్ ఓ, చింతపల్లి మండలంలో పశు వైద్యాధికారి, మర్రిగూడ మండలంలోని సర్వేయర్ అధికారి, చౌటుప్పల్ పట్టణంలో ట్రాన్స్కో అధికారి, తుంగతుర్తి లోని సోషల్ బాలికల వెల్ఫేర్ హాస్టల్ అధికారి, డిండి మండలంలోని రెవెన్యూ ఇన్స్పెక్టర్, నల్గొండ పట్టణంలోని ఆర్టీఏ అధికారి, వాడపల్లి చెక్ పోస్ట్ నిర్వహణ అధికారి, తిరుమలగిరి ఎస్సై, కానిస్టేబుల్ పై కేసులు నమోదు చేశారు. గత ఏడాది మొత్తం 14 కేసులు నమోదు కాగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 6 కేసులు నమోదయ్యాయి. వీటితోపాటు ఈనెల 21వ తేదీ సోమవారం రోజు ఒకే రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ఏసీబీ కేసులు నమోదై నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా ఐదు కేసులు నమోదు కావడం అరుదైన విషయంగా అధికార వర్గాలు భావిస్తున్నాయి. దీనిని బట్టి చూస్తే ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు లెక్కలేనితనంగా అవినీతికి పాల్పడు తున్నారని అనడానికి ఈ సంఘటనలు అద్దం పడుతున్నాయి. ఈ వరుస సంఘటనలతో సూర్యాపేట జిల్లాలోని ప్రధానంగా హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తమ య్యారు. వీటిలో హుజూర్నగర్ నియోజకవర్గంలోని రెవెన్యూ, పోలీస్ శాఖ సంబంధించిన అధికారులపై అవినీతి ఆరోపణలు అధికంగా వస్తున్నట్లు ప్రచారం జరుగుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న అభిప్రాయాలను అధికారులు వ్యక్తం చేస్తున్నారు.ఏసిబి డిఎస్పి జగదీష్ చందర్ వివరణ : దాడుల విషయంపై నల్గొండ అవినీతి నిరోధక శాఖ డిఎస్పి జగదీష్ చందర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా అవినీతికి పాల్పడితే బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రజలు తీసుకొచ్చిన ఫిర్యాదులపై అవినీతికి పాల్పడుతూ ఇబ్బందులు పెడితే ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. బాధితులు ఎవరైనా అధికారులకు ఫిర్యాదు చేసిన సమయంలో లంచం అడిగినట్లయితే ఎసిబి అధికారులకు సమాచారం అందించాలని అట్టి సమాచారాన్ని అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి..)

భూ సమస్యలు లేని మండలాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఆర్ఓఆర్ చట్టంతో ఇక నుంచి భూ సమస్యలు ఉండవన్నారు. భూ రక్షణ కోసం ఇక నుంచి నిష్ణాతులైన భూ సర్వేయర్తో ప్రత్యేక భూ మ్యాప్ తయారు చేయించి పాసు పుస్తకం చివరి పేజీలో జత చేయడం జరుగుతుందన్నారు. దీంతో భూమి అమ్మినా.. కొన్నా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావని, ఇక నుంచి ఖబ్జాలకు, ఆక్రమణాలకు గురి కాకుండా భూమికి భద్రత లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా భూ భారతిలో పొందుపర్చిన 23 సెక్షన్లు, 16 రూల్స్ను రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. రూపాయి లేకుండా భూ సమస్యలపై నేరుగా రెవిన్యూ అధికారులే తమ ఇండ్ల వద్దకు వచ్చి భూ సమస్యలను పరిష్కరించే దిశగా దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. భూ సమస్యలను పరిష్కరించే విధంగా భూ భారతి చట్టాన్ని రెవిన్యూ అధికారులు అమలు చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. భూ భారతితోనైనా భూ సమస్యలను పరిష్కారం దిశగా సాగాలన్నారు. సంస్థాన్నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఏళ్ల నాటి నుంచి భూమిని సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు భూ భారతితోనైనా సమస్యలు పరిష్కరిస్తారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆ దిశగా రెవిన్యూ అధికారులు పనిచేయాలన్నారు. కాగా అంతకు ముందు భూ భారతి చట్టంను తీసుకరాడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం, మంత్రులు, ఎమ్మెల్యే రాజగోపాల్రెడ్డి చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు సభా ప్రాంగణం వద్ద పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, తహశీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ఎంఎఓ ముత్యాల నాగరాజు, ఎంపిడిఓ సందీప్, ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోరు బావుల వైర్ల దొంగల అరెస్ట్

*22 ప్రభాతవార్త తిప్పర్తి*



తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పగటి పూట బోరు బావుల నుంచి సర్వీస్ వైర్లను దొంగిలిస్తూ వచ్చిన ఇద్దరు దొంగలను తిప్పర్తి పోలీసులు అరెస్టు చేసి మొత్తం రూ.53,800/ విలువైన వైర్లు మరియు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తిప్పర్తి ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారుకేసు వివరాలు:2025 ఏప్రిల్ 20వ తేదీన పెదసూరారం గ్రామానికి చెందిన కోట్ల జాలేందర్ రెడ్డి అనే రైతు తన పొలంలోని బోరుబావి నుండి సుమారు 160 మీటర్ల సర్వీస్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు చేశాడు. దీని విలువ సుమారు రూ.26,000/గా ఉంది.ఫిర్యాదు మేరకు తిప్పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఏప్రిల్ 22వ తేదీన ఉదయం 07:00 గంటల సమయంలో తిప్పర్తి పోలీసులు విబీ565 వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా, మోటార్ సైకిల్ (గళి05నిరి3097) పై ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించి పారిపోవడానికి యత్నించారు. వారిని వెంటనే అడ్డగించి కస్టడీకి తీసుకొని విచారించగా..వీరిలోతి1: అన్నపూరి రవి, వయసు: 36 సంవత్సరాలు, వృత్తి: ఐరన్ వర్కర్, రామ్నగర్, నల్గొంతి2: శిగా ఉపేందర్, వయసు: 31 సంవత్సరాలు, వృత్తి: కూలీ, చందుపట్ల, సూర్యాపే తిప్పర్తి మండలం లో గల రాయన్ గూడెం, తిప్పలమ్మ గూడెం గ్రామాల్లో ఇటీవల జరిగిన వైర్ దొంగతనాలను అంగీకరించినారు మరియు ఇట్టి కేసుల్లో గల సుమారు 53,800/ విలువ గల 340 మీటర్ల గల వైర్ ను రికవరీ చేసినామువీరు దొంగిలించిన వైర్లు నల్గొండ పట్టణంలోని తి3: వల్లబ్దాసు యల్లయ్య అనే స్క్రాప్ దుకాణంలో విక్రయించారు. యల్లయ్య పరారీలో ఉన్నాడు. ముందస్తు నేర చరిత్ర:తి1 త్ళ్ళ్ళు ళ్ళ్ గతంలో రెండు దొంగతనం కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు:రైతులకు పోలీసు వారి సూచన:రైతులు తమ పొలాలను గమనిస్తూ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. సర్వీస్ వైర్లు మరియు ఇతర పరికరాలను రక్షించేందుకు ఫెన్సింగ్, సీసీ కెమెరా ఏర్పాటు చేయడం ఉత్తమం అని ఎస్ఐ సాయి ప్రశాంత్ అన్నారు




## వడ్ల కుప్పను మాయం చేసిన దొంగలు

*ప్రభాతవార్త కేతేపల్లి ఏప్రిల్ 22*



కేతేపల్లి లోని భీమారం రోడ్డు మార్గంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రానికి స్థలం లేకపోవడంతో రైతులు వరి ధాన్యాన్ని రోడ్డుపై ఆరబోశారు, ధాన్యం కుప్పలు శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 12 క్వింటాల వడ్లను దొంగిలించారు, కేతేపల్లి ఎస్సై శివతేజ ఘటన స్థలాన్ని పరిశీలించారు, సీసీ ఫుటేజ్ ఆధారంగా ధాన్యం కుప్పను దొంగిలించిన దుండగులను గాలించి పట్టుకుంటామని తెలిపారు.

# ట్రాన్స్ ఫార్మర్లు ధ్వంసం చేసిన దుండగులు

**కీలక పరికరాలతో పాటు కేబుల్ వైర్ చోరీ**

**పంట నాశనం అవుతుందని లబోదిబోమంటున్న రైతు మోహన్**



**దేవరకొండ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** అన్నదాతలు పొలానికి నీరు పెట్టాలంటే అవసరమైనవి ట్రాన్స్ ఫార్మర్స్ అలాంటి ట్రాన్స్ ఫార్మర్లపై ఆ దొంగల కన్ను పడింది . ఇంకేముంది అదును కోసం ఎదురు చూశారు. రాత్రి పొలాల వద్ద రైతులు లేని సమయంలో 2 ట్రాన్స్ ఫార్మర్లను కిందికి దించి అందులోని వస్తువులతో పాటు ఆయిలను దొంగిలించారు, రైతు ఉదయం పొలానికి వచ్చి చూడగా .. ఆయా ట్రాన్స్ ఫార్మర్లలోని వస్తువులు దొంగిలించారని ఆ అన్నదాత లబోదిబోమన్న ఘటన దేవరకొండలో చోటుచేసుకుంది. మండలంలోని కాచారం గ్రామ పరిధిలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు లెండెల మోహన్ అనే రైతు పొలంలో ఉన్న రెండు ట్రాన్స్ ఫార్మర్ల ను ధ్వంసం చేసి వాటిలో ఉన్న పరికరాలతో పాటు ఆయిల్ , కేబుల్ వైరును ఎత్తుకెళ్లారు. రైతు మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి పంటకు నీళ్లు మళ్లించేందుకు వచ్చి మోటర్ ఆన్ చేశాడు. నీళ్ల రాకపోవడంతో ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లి చూడగా రెండు ట్రాన్స్ ఫార్మర్లు చెల్లాచెదురుగా పడి ఉండడంతో గుర్తు తెలియని దుండగులు అపహరించారని గ్రహించిన సదరు రైతు స్థానిక పోలీస్ స్టేషన్, విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు, విద్యుత్ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి దుండగులు ధ్వంసం చేసిన ట్రాన్స్ ఫార్మర్లను పరిశీలించినట్లు రైతు మోహన్ తెలిపారు.

**దుండగులను శిక్షి ంచి తనను ఆదుకోవాలి:**

**బాధిత రైతు లెండెల మోహన్**



దుండగులు చేసిన పనికి చేతికొచ్చిన వరిపంట నీళ్లు లేక నాశనం అవుతుంది. అధికారులు వెంటనే స్పందించి దుండగులను పట్టుకొని శికించాలి. కొత్త ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసి తనను ఆదుకోవాలని కోరుతున్నాను. ట్రాన్స్ ఫార్మర్స్ లో దొంగిలించిన పరికరాలతో పాటు ఆయిల్ విలువ సుమారు రూ. 70 వేల వరకు ఉంటుందని తెలిపారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:*

బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హాలియా సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని హాలియా విద్యుత్ ఏఈ ధనరాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కెవి లైన్ వెంబటి ఉన్న చెట్లను తొలగించుటకు హాలియా పట్టణంలోని సబ్ స్టేషన్ నందు ఉన్న అన్ని 11 కె.వి ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయునట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## మండల పిఆర్టియు నూతన అధ్యక్షునిగా ఇరుమాది పాపిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

*పెద్దవూర ఏప్రిల్ 22 ప్రభాత వార్త*



మండల పిఆర్టియు నూతన అధ్యక్షులుగా ఇరుమాధిపాపరెడ్డి ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్టియు బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ సంద ర్భంగా ఎన్నికైన ఇరుమాదిపాపి రెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా నరందాసు దుర్గ ప్రసాదులకు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు నుండి ఎన్నికల ధ్రువపత్రం స్వీకరించారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ తరిరాము, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రామ్ నాయక్, రూప, దేవేందర్, నాగిరెడ్డి, సంతోష్,రామ్మూర్తి, పార్వతీ, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సాగర్ ప్రభుత్వ కళాశా విద్యార్థుల ప్రతిభ...

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 22*





ఇంటర్ పరీక్షా ఫలితాల్లో నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీ!!!యసంవత్స!!!రఫలితాల్లో నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశా నల్గొండ జిల్లా స్థాయిలో 64.58 శాతంతో!!!మూడో స్థానంలో నిలిచింది . ఈ కళాశాల ద్వితీయ సంవత్సర ఫలితాల్లో!!!ఎంపీసీ విభాగంలో నీలకుర్తి సహస్ర 982 మార్కులతో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలువగా బైపిసి విభాగంలో!!!పానుగంటి నాన్సీ 971 మార్కులతో జిల్లా స్థాయిలో రెండవ స్థానం లో నిలిచింది. ఫలితాల పట్ల కళాశాల ప్రిన్సిపాల్ దాసరి రాజశేఖర్ హర్ష వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా స్థానిక బిసి గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులు సాధించిన ఫలితాలను ప్రిన్సిపల్ రాజశేఖర్ వివరించారు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 85.57!! ద్వితీయ సంవత్సరంలో 81.45!! ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు ప్రథమసంవత్సరం విభాగంలో గిరిబాబు ఎంపీసీ విభాగంలో 445/460 బైపిసి విభాగంలో జయశంకర్ 440కి 424 సీఈసీ విభాగంలో మనోజ్ 500 కు 447 ద్వితీయ సంవత్సరం విభాగంలో సాయినాథ్ ఎంపీసీ 973/1000 వెంకటరమణ సిఇసి విభాగంలో 930/1000 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే: మాజీ ఎమ్మెల్యే భగత్



**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 22:** పోయింది అధికారం మాత్రమేనని తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే అని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కోసం హాలియా పట్టణంలో అనుముల మండలానికి చెందిన ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో జరిగే సభకు నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని వారు పిలిపునిచ్చారు. ఈ సభకు హజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసోల్లా గుండెల్లో రైళ్లు పరుగేత్తాలి అని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం..భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని ఆయన అన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, అనుముల మండలం ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండలా అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతదేశం భిన్న సంస్కృతులకు మూలం: మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి

**హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 22:** భారతదేశ భిన్న సంస్కృతులకు మూలమని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ దేశంలో భిన్న సంస్కృతులు ఉన్న అందరూ సోదర భావంతో ఎవరి సంప్రదాయాలను వారు పాటిస్తూ స్నేహ సంబంధాలతో ముందుకు వెళ్లడం గర్వకారణమని, విద్యార్థులు కూడా అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లి ఉన్నత స్థితికి చేరాలని ఆకాం క్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో స్నేహం యొక్క విలువలు తెలిపే చల్ మీ ప్రోగ్రామ్ను, అదేవిధంగా భారతదేశం యొక్క విశిష్టతను సమగ్రతను తెలియపరిచే ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ప్రోగ్రాములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, సైదులు, నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, సైదిరెడ్డి, అరవింద్ కుమార్, చేన్ను వెంకట్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, పార్వతమ్మ, కృష్ణవేణి, శకుంతల, శ్రీదేవి, కల్పలత, ముజాయిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# భూపాల్‌రెడ్డిని పరామర్శించిన చిరుమర్తి లింగయ్య



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 22*

మండలంలోని మధవెడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొక్క భూపాల్ రెడ్డి అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మంగళవారం ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు సమన్వయసమితి అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణు, దుబ్బాక శ్రీధర్, మేకల రాజి రెడ్డి, మర్రి లింగయ్య తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించకపోతే భారీ ఉద్యమాలు తప్పవు...

### ఎంజియు అఖిలపక్ష విద్యార్థి సంఘం హెచ్చరిక



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 22*

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిలో గత ఎన్నో సంవత్సరాలుగా నిరంతరంగా సేవలు అందిస్తున్న అధ్యాపకులకు మద్దతు ప్రకటించారు మహాత్మగాంధీ యూనివర్సిటీ అఖిలపక్ష విద్యార్థి సంఘం నాయకులు. ఈ సందర్భంగా అఖిలపక్ష విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న అధ్యాపకుల సేవలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం జారీ చేసిన జిఓ 21ని వెంటనే రద్దు చేయాలని, ఈ విధానం వల్ల కాంట్రాక్ట్ అధ్యాపకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇది విద్యారంగానికి కూడా తీవ్ర నష్టం చేస్తున్నదని, పరిశోధన, బోధన నాణ్యత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న అర్హత కలిగిన అధ్యాపకుల సేవలను రెగ్యులరైజ్ చేయడం అవసరమన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక, మానసిక ఒత్తిడితో జీవించాల్సి వస్తోందని, ఇది వారి జీవితాలపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే, మహాత్మగాంధీ యూనివర్సిటీ వేదికగా విద్యార్థి సంఘాల పతాకంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ చర్యల ద్వారా సమస్యను విస్తృత స్థాయిలో ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. తమ పోరాటం పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా సాగుతుందని, కాంట్రాక్ట్ అధ్యాపకులకు న్యాయం కలగాల్సిందేనని, ప్రభుత్వానికి ఇది చివరి హెచ్చరిక అని మహాత్మాగాంధీ యూనివర్సిటీ అఖిలపక్ష విద్యార్థి సంఘం నాయకులు బిఆర్ఎస్‌వి నాయకులు వాడపల్లి నవీన్, ఎస్ఎఫ్ఐ రవికుమార్, పిడిఎస్‌యు హర్ష స్పష్టం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దరఖాస్తులో తప్పులు సరిచేసుకోవచ్చు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 22*

రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా 14 ఎప్రిల్ 2025 వరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల దరఖాస్తులలో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే అట్టి తప్పులను ఎంపిడిఓ కార్యాలయం నందు సరి చేసుకొనే అవకాశం ప్రభుత్వం కల్పించినది కావున ఇట్టి విషయాన్ని దరఖాస్తుదారులు గమనించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి ఉమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కరపత్రాలు విడుదల

*నడిగూడెం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:*



ఈనెల 27న టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రజతోత్సవ సభ కరపత్ర ఆవిష్కరణ బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ వరంగల్ లో ఈ నెల 27న జరిగే రజితోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లేని ఆటకెక్కించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లం శ్రీనివాస్ దాసరి శ్రీనివాస్ మేకల గంగరాజు, దున్న సుధాకర్, గుండు శ్రీను, తంగేళ్ల లింగయ్య, మోలానా, ఎస్కె జలీల్, షేక్ గౌస్, ఉద్యమ నాయకులు దున్న ప్రవీణ్, ఎండి రఫీ, జాకీరు హుస్సేన్, అమరబోయిన సైదారావు,, నక్క సైదులు, దున్న రవి, గుంజ వీరబాబు, నక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ అంత్యక్రియలు



*మునగాల ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

మండల పరిధిలో ముకుందాపురంలో ప్రమాద సంఘటనలో తీవ్రంగా గాయపడ్డా కానిస్టేబుల్ రాంబాబు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించడంతో ఆయన అంత్యక్రియలు మునగాల లో మంగళవారం పోలీస్ అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. రాంబాబు పలువురుతో కలివిడిగా ఉండేవాడని ఆయన మృతితో గ్రామంలో అలుముకున్నాయి. రాంబాబు(42) మృతదేహాన్ని ఏరియా హాస్పిటల్ లో కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ,జిల్లా ఎస్పీ నర్సింహ సందర్శించి మృతుడి మృతదేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం ఎస్పీ దహన సంస్కారాల నిమిత్తం రూ. 30 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, మృతుడి నివాసం నందు బంధుమిత్రుల రోదనాలతో ఆ ప్రాంతమంతా తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ అంతిమయాత్రలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్ , స్థానిక కోదాడ డివిజనల్ సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించారు.

# ప్రీ స్కూల్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే

*మునగాల ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



ప్రీ స్కూల్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడి సూపర్వైజర్ బెజవాడ సరిత తెలిపారు. మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 4లో పోషక పక్షోత్సవాల్లో భాగంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించామన్నారు. గర్భిణీలు బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు. అంగన్వాడీలు సూచించిన విధంగా ఆహారాన్ని తీసుకోవాల న్నారు. గర్భిణీల బాలింతల నమోదు విషయంలో నిరక్ష ్యంల్లి చేయవద్దన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జి సంధ్యారాణి ఆయా రేష్మ గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నడిగూడెం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:*

మండలంలోని నడిగూడెం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో ఏ ఈ కె. సైదయ్య తెలిపారు. నడిగూడెం సబ్ స్టేషన్ పరిధి లో 11 కేవీ ఎత్తిపోతల ఫీడర్, ఆకు పాముల సబ్ స్టేషన్ పరిధిలో కోదండ రామాపురం ఫీడర్ 11 కెవి లైన్లకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మలు తొలగించనున్నందున విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు లిఫ్ట్ ఫీడర్, తెల్లబెల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.




# ఇంటర్ లో నూరు శాతం ఉత్తీర్ణత

*నడిగూడెం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:*





ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల బాలికలు నూరు శాతం ఫలితాలు సాధించారు. ఇంటర్ ప్రథమ , ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి సైన్స్ గ్రూపుల్లో 77 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీనులై నూరు శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలను సాధించారని తెలిపారు. ఎం. వినీల 440 మార్కులకు 429 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలను సాధించినట్లు తెలిపారు. ఎం సంధ్య 474 మార్కులకు గాను 464 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకు పొందారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులుఅయినట్లు తెలిపారు. పి అఖిల 1000 మార్కుల గాను 967 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకు సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం బైపిసి లో 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలను సాధించినట్లు తెలిపారు. బి శ్రీవిద్య 1000 మార్కులకు గాను 955 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకు సాధించింది. 100!! ఫలితాలను సాధించడం పట్ల కళాశాలలో అధ్యాపకులు మంగళవారం స్వీట్లు పంపిణీ చేశారు. ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్లు అభినందించారు. చదువులో మరింత రాణించి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు.

# జూనియర్ కళాశాలలో 85 శాతం ఉత్తీర్ణత

*నడిగూడెం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:*



నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో 85!! ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ తెలిపారు .ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జనరల్ ఒకేషనల్ 123 మంది విద్యార్థులకు గాను 104 మంది 85!! ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 101 విద్యార్థులకు గాను 71 మంది ఉత్తీర్ణులై 70!! సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ఎంపీసీ సెకండ్ ఇయర్ లో ఎం శశాంక్ 957 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. వృత్తి విద్యా కోర్సు విభాగంలో కే అను శ్రీ 891, టి సతీష్ 896, మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎన్ సాత్విక్ రెడ్డి 44 వై విజయ్ 434 విగ్నేష్ 427 వృత్తివిద్య కోర్సుల విభాగంలో నాగశ్రీ 480 మార్కులు నాగసాయి 467 మార్కులు అమీర్ ఖాన్ 475 మార్కులు సాధించినట్లు తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

*కోదాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:*



పట్టణంలో సురేష్ హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్న గిరిజన వృద్ధ మహిళ బానోత్ సీతమ్మకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారు స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులను సంప్రదించగా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు చారుగండ్ల రాజశేఖర్ రక్తదాతగా నిలిచి తిరుమల బ్లడ్ బ్యాంకులో 38 వ సారి తన రక్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు యాదా సుధాకర్, పత్తి నరేందర్ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రజయోత్సవ సభకు చీమలదండుల కదలాలి:

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజయోత్సవ సభకు ప్రజలు, టిఆర్ఎస్ శ్రేణులు చీమలదండులా కదిలి రావాలని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక పిఎస్ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ రజయోత్సవ సభ విజయవంతనికి నాయకులు, కార్యకర్తలతో సన్నాహా సమావేశంను నిర్వహించారు. దీనికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెక్కిన కాంగ్రెస్ పార్టీ... ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయడంలేదని విమర్శించారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చెయ్యడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. పదేండ్ల కెసిఆర్ పాలనలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, సాగునీరు, ప్రాజెక్టుల నిర్మాణం, ఐటీ కంపెనీల ఏర్పాటుతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని చెప్పారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని అన్నారు. ప్రజలు మంచేదో చెడేదో అన్ని గమనిస్తున్నారని అన్నారు. అనంతరం మండలంలోని కూరెళ్ళ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు నార్కట్పల్లి ప్రేమ్ కుమార్ బిఆర్ఎస్ గూటికి చేరాడు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గులాబీ కండువాను మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి,



మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ సమక్షంలో గులాబీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి యాస కవిత, మాజీ మండల అధ్యక్షుడు భాషబోయిన ఉప్పలయ్య, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, సోలిపురం అరుణ, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రమేష్ గౌడ్, పంజాల వెంకటేశం, గడ్డమీది రమేష్, ఘనగాని మల్లేశం, కోల్ల సత్తయ్య, నాయిని నరసింహారెడ్డి, మండల నాయకులు మామిడి శ్రీనివాస్, కాలె మల్లేశం, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు ప్రతి కంఠం శంతన్ రాజు, గడ్డం నర్సయ్య, యాదగిరి గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి హైమద్, పట్టణ విద్యార్థి అధ్యక్షులు గడ్డం సతీష్, మండల యువజన నాయకులు పంజాల రాజు, వినయ్ పాల్గొన్నారు.

## ఆలేరులో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి


*బీబీనగర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

పాల రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు రైతుల ఖాతాలో జమ చేయాలని వ్యవసాయకార్మిక సంఘంజిల్లానాయకులుగాడి శ్రీనివాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని జమీలపేట పాలకేంద్రం వద్దరైతులతో కలిసి సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. తక్షణమే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక బిల్లు పెండింగ్ లో ఉన్న దాన్ని విజయ డైరీ సంస్థ వెంటనే చెల్లించాలని అన్నారు. నష్టాల పేరుతో మదర్ డైరీ సంస్థ యొక్క ఆస్తులను విక్రయించొద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేనా ఇచ్చి మదర్ డైరీ ని ఆదుకోవాలని కోరారు. సబ్సిడీపై దాణ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. పాడి గేదెలకు, పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా



మొత్తాన్ని చెల్లించాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఆలేరులో జరిగే రాష్ట్ర సదస్సులో పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి రేసురామచంద్రారెడ్డి, వరిగంటినరేందర్, పోనాగంటి కృష్ణ, పి మురళి, పి వంశీ, రాములు, వి మహేందరు,డి పవన్ కళ్యాణ్, చినాల మహేష,తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## రాయరావుపేట అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

*బీబీనగర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*



మండలంలోని రాయరావుపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లలకు మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ కార్యక్రమాల గురించి వివరించారు. చిన్నారులచే ఆటలు పాటలు పాడించారు. ప్రోగ్రెస్ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా అంగన్వాడీలో పిల్లలకు పౌష్టికా ఆహారం తోపాటు, అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. సునీత అంగన్వాడీ టీచర్ కే. లక్ష్మి ్మ, ఆయా బి.మంజుల, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి

### రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

*వలిగొండ ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

భూభారతి చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, తెలంగాణ భూభారతి చట్టం ప్రతి బీదవాడికి చుట్టంలా సహాయపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి 2025 చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో భాగంగా మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ముందుగా ప్రపంచ శాంతి దూత పోప్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచిత ఆలోచనతో 2020 చట్టం తీసుకువచ్చి రాష్ట్రంలో భూ సమస్యలను అధికం చేసిందని, కేవలం నలుగురి ఆలోచన 2020 చట్టం అని విమర్శించారు. అలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ భూభారతి 2025 చట్టం తీసుకురావడానికి మారుమూల గ్రామాల్లోని పెద్దమనుషుల, మేధావుల, విజ్ఞానవంతుల, విద్యావంతుల, భూ సమస్యలు తెలిసిన వారి, ప్రతిపక్షాల విమర్శలు సలహాలు తీసుకొని తయారుచేసిన చట్టాన్ని 60 రోజులు అసెంబ్లీలో చర్చించిన తర్వాతనే ప్రవేశపెట్టిన చట్టం భూభారతి చట్టం అని అన్నారు. ఏదైనా చట్టం తీసుకువస్తే ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ఉండాలి కానీ బడా బాబుల కోసం తీసుకురావద్దని, గత ప్రభుత్వం బడా బాబుల కోసం 2020 చట్టాన్ని తీసుకువచ్చి ధరణి పోర్టల్ ను ప్రవేశపెట్టి రైతుబంధు పేరుతో బడా బాబుల జేబులు నింపారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని 32 జిల్లాలలో నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకొని భూ సమస్యలు పరిష్కరించి ఆ తర్వాత ప్రతి జిల్లాకు నాలుగు మండలాలను ఎంపిక చేసి భూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో భూ సమస్యలు లేకుండా పరిష్కరించేందుకే భూభారతి 2025 చట్టం పనిచేస్తుందని అన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండానే భూ సమస్యలు తీర్చడానికి భూభారతి చట్టం వచ్చిందన్నారు. సమస్యల పరిష్కారం కోసం మీరు దరఖాస్తు చేయవలసి చేసుకోవాల్సిన అవసరం లేదని, అధికారులే మీ గ్రామానికి వచ్చి మీ సమస్యల కోసం దరఖాస్తు ఇచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉందో భూమికి కూడా భూధార్ ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు వ్యవసాయ భూములకు మాత్రమే పాస్ బుక్కులు ఉండేవని ఇకనుండి ఇండ్లకు ప్లాట్లకు కూడా పాసుబుక్కులు ఉంటాయని, అది కూడా మ్యాప్ తో కూడిన పాస్ బుక్ అందిస్తామని తెలిపారు. మ్యాప్ తో కూడిన పాస్ బుక్ ఉండడంతో ఎంత పెద్ద ధనవంతుడైన బీదవాడి భూమిని లాక్కునే ప్రయత్నం మానుకోవాల్సిందే నని స్పష్టం చేశారు. మీ భూమిని ఎవరో ఆక్రమించుకుంటారని చింత వీడి ప్రశాంతంగా జీవించాడని అన్నారు. భూ సమస్యల పరిష్కారం తాసిల్దార్ కార్యాలయంలో కాకుంటే ఆర్డీవోను సంప్రదించాలి అక్కడ కూడా కాకుంటే అడిషనల్ కలెక్టర్ ను సంప్రదించాలి అక్కడ కూడా పరిష్కరిష్కారం కాకుంటే జిల్లా కలెక్టర్ ను సంప్రదించాలి ఆయన వద్ద కూడా సమస్య తీరకుంటే సీసీఎల్ఐ కి వెళ్ళాలి అక్కడ పరిష్కారం కాకుంటే స్పెషల్ ట్రిబ్యునల్ను ఆశ్రయించే విధంగా చట్టాన్ని రూపొందించామని సూచించారు. ఏదైనా సమస్య కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో పరిష్కారం కాకుంటే 31 వ రోజున మీ సమస్య పరిష్కారం జరిగిపోతుంది అని తెలిపారు. భూ సమస్యల కోసం అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలని, ఆల సత్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. రైతుల భూ సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమిస్తున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారిని నియమించేందుకు 10695 మందిని నియమించనున్నామని అన్నారు. ఇకనుంచి రాష్ట్రవ్యాప్తంగా భూ రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా పొందుపరిచి భూ ఆధార్ కార్డును అందించేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 9 లక్షల 25 వేల సాదా బైనా మన దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి పేదవాడి కన్నీళ్లు తుడిచేందుకే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి జోన్ డిసిపి ఆకాంశ్ యాదవ్,ఆర్డీవోలు శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి , తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, వలిగొండ బోనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమా నాయక్, రేఖ నాయక్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ మొత్తం శెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# ముందస్తు బడిబాట కార్యక్రమం

### పి.యం. జడ్పీ హై స్కూల్, పలివె

**మునుగోడు ఏప్రిల్ 21 ప్రభాత వార్త** మండల పరిధిలోని పలివెల గ్రామంలో "మన ఊరి బడిలోనే మన పిల్లలను చేర్పించండి ప్రైవేట్ పాఠశాలల ఫీజులు భారం తగ్గించండి" అనే నినాదంతో ముందస్తు బడిబాట కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానో పాధ్యాయులు తాటి శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థు లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలను ఎన్నుకోవాలని కోరారు. పాఠశాల ప్రత్యేకతలు:స్వచ్ఛంద సంస్థల సహకారంతో 50 మంది విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ట్రాన్స్ పోర్ట్ సహాయంగా 80 మంది విద్యార్థులకు రూ. 4800 చొప్పున మంజూరు. వచ్చే ఏడాది ప్రతీ విద్యార్థికి రూ. 6000 చొప్పున మంజూరు కానుంది. సీసీ కెమెరాల ద్వారా పాఠశాలలో భద్రతా పర్యవేక్షణ కలదు. 30 కంప్యూటర్లతో కంప్యూటర్ విద్య అందుబాటులో ఉంటుంది. చారిత్రక ప్రదేశాల సందర్శన ద్వారా విద్యార్థులకు వ్యాప్తి చెందుతారు. 6వ




తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని అవసరమైన సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్న నేపథ్యంలో, ప్రైవేట్ పాఠశాలలపై భారం పడకుండా స్థానిక పాఠశాలను శ్రేయస్కరంగా భావించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెరిక నరసింహ, ఉయ్యాల యాదయ్య, విలియం రాజు, గేర నరసింహ, వెంకన్న, రాఘవేంద్ర, అంజిలమ్మ, కవిత, సావిత్రి గారులతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# సేంద్రీయ ఎరువులతో రైతులకు మేలు

### ....సేంద్రీయ ఎరువులపై అవగాహన సదస్సు

### ...జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్




**చింతపల్లి,22ఏప్రిల్,ప్రభాతవార్త:** సేంద్రీయ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం కాపాడడంతో పాటు రైతులకు ఎన్నో రకాల మేలు చేకూరుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామంలోని రైతు వేదికలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో కిసాన్ సంగోష్టి కార్యక్రమంలో భాగంగా సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ రసాయనిక ఎరువులను వాడటం వల్ల ప్రతి ఏటా భూసారం తగ్గిపోతుందని, దీంతో రాబోయే రెండు మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగడే భూమి ఎక్కడా లేకుండా పోతుందని అన్నారు . తిండి గింజలు కూడా దొరకడం కష్టమవుతుందని తెలిపారు. భూసారాన్ని రక్షించుకోవాలంటే కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని దశలవారిగా పూర్తిగా తగ్గించుకోవాలన్నారు. మన పూర్వీకులు ఆచరించిన సాంప్రదాయ సేంద్రీయ ఎరువులను వాడితే భూసారాన్ని కాపాడుకోవడంతోపాటు పంట దిగుబడి సైతం ఊహించని రీతిలో పెరుగుతుందన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకంతో పండించిన పంట ఉత్పత్తులను భుజించడంవల్ల ఆరోగ్యాలు సైతం మెరుగు పడతాయని ,అసుపత్రి ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి పౌరుడు ఏదో ఒక ఆరోగ్య సమస్యతహో బాధ పడుతున్నారని, ఇందుకు రసాయన ఎరువులతో కూడిన పంట ఉత్పత్తులను భుజించడ వల్లనే అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. సేంద్రీయ ఎరువులను పూర్తిగా పశువుల పేడ, చెరువులలో లభించే నల్లమట్టి, నట్టలతో తయారు చేసిన కంపోస్టు ఎరువులతో కలిపి రూపొందించడం జరుగు తుందని అన్నారు. కాటన్ సీడ్ కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోకూడదని, లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. విత్తన కొనుగోలు బిల్‌ను సీజన్ అయ్యేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీలక్ష్మి, ఏవో శ్రావణకుమారి, మద్రాస్ ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మిర్యాలగూడ మేనేజర్ రామారావు, మౌనిక, ఫర్టిలైజర్ మాల్ డీలర్ పూల యాదయ్య, పుల్లారెడ్డి, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పడమటి తాళ్లలో ముందస్తు బడిబాట

**చండూరు రూరల్,22ఏప్రిల్,ప్రభాతవార్త:**




మండలంలోని పడమటితాళ్ల గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలవైపు మళ్లించడానికి ,పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న వివిద వసతులను తల్లిదండ్రులకు తెలియజేస్తూ మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల ధనయ్య, ఉపాధ్యాయుడు పి. బాలకృష్ణ, గ్రామ పెద్దలతో కలిసి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు., తమ పాఠశాలలో విద్యార్థు లను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్య మైన విద్య అందుతుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జిల్లా మౌనిక, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగార్జున గ్రామర్ స్కూల్ ఆన్వల్ డే వేడుకలు

**చింతపల్లి,22ఏప్రిల్,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని నాగార్జున గ్రామర్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు కరస్పాండెంట్ పులిరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల పలు సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా పులిరాజ్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు ఇతర అన్ని రంగాల్లో తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, విలువలు పాటించాలన్నారు. పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో కార్పోరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించి జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకునే విదంగా తీర్చిదిద్దడం తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ

**చండూరు,22ఏప్రిల్,ప్రభాతవార్త:**




పేద ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, చండూరు ఏఎంసి డైరెక్టర్ నలపరాజు రామ లింగయ్య అన్నారు. మంగళవారం చండూరులోని సిపిఐ కార్యా లయంలో జరిగిన ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్రం ప్రభుత్వం అవ లంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని గ్రామాల్లో సిపిఐ బలోపేతానికి కృషి చేయాలని నాయకులకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, బరిగల వెంకటేష్, దోటి వెంకన్న, బండమీది వెంకటేశం, జెల్లా శ్రీను, సిహెచ్ ఉషయ్య, నాయకకులు పల్లె శంకరయ్య, శివర్ల లింగస్వామి, పల్లె నరసింహ, పరమేష్, దోటి యాదయ్య, కాశిమల్ల శ్రీను, దశరథ, గడ్డం నవీన్, యాదయ్య, కట్ట వెంకన్న, ఎండి కరీం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**చింతపల్లి,22ఏప్రిల్,ప్రభాతవార్త:**




చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట) గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాత్రి వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానో పాధ్యాయులు గడ్డం సురేందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈవో అంజయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన అందిస్తారని, ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే సౌకర్యాలను వినియోగించుకొని ఉపాధ్యాయుల ఉత్తమ బోధనతో మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థుల ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో తీదేడు తాజా మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్‌యాదవ్, మర్రు పాండురంగారావు, మొరుపోజు రాజేశ్వరి, ప్రత్యేక అధికారి శేఖరన, వాసుదేవరెడ్డి, వివిద గ్రామాల ప్రధానో పాధ్యాయులు పద్మ, నాగేశ్వర్‌రావు, శేషు, శ్రీరాములు, పెద్దన్న, అనంతరెడ్డి, రాంరెడ్డి, ఆనందబాబు, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పద్మ, విషు కాంత, శ్రీరాములు, నర్సింహ, బక్కయ్య, గ్రామ పెద్దలు కొరివి యాదగిరి, బెక్కం సతీష్, షైక్ సిద్దిక్, దాసరి మరయ్య, శివర్ల శంకర్ యాదవ్, దాసరి ముత్తయ్య, గునమోని శ్రీనివాస్, చింతకుంట్ల రాకేష్, లింగయ్య, కొండల్, కల్లు శ్రీను, సత్తయ్య, గంటల చంద్రయ్య, వివిద గ్రామాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## లింగ బలిజ సంఘం నూతన కమిటి ఏర్పాటు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 22**



మండలంలోని అక్కెనపల్లి గ్రామ వీర శైవ లింగాయత్ బలిజ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం జరిగిన ఆ సంఘం లింగాయత్ బలిజ సామాజిక వర్గం నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఏర్పాటు చేశారు. నూతన కమిటి అధ్యక్షునిగా గోధుమల సాయి కిరణ్, ఉపాధ్యక్షునిగా గోధుమల శివ శంకర్, కార్యదర్శిగా ఎనోతుల శివశంకరప్పలను ఎన్ను కున్నారు. కార్యక్రమంలో బలిజ సామాజిక వర్గం నాయకులు పాల్గొన్నారు.

# నకిరేకల్ లో ఘనంగా రష్యా విప్లవ రథసారథి వి ఐ లెనిన్ 155వ జయంతి

ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 22

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనం లో జండా ఎగరవేస్తున్న డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవిఏప్రిల్ 22న సిపిఐ (ఎంఎల్) ఆవిర్భావ,దినోత్స వం,మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు రష్యా విప్లవ నేత శ్రామిక వర్గ వీర పుత్రుడు కామ్రేడ్ వీ,ఐ లెనిన్ 155వ జయంతిని నకిరేకల్ కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవనం లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి పార్టీ జెండాను ఎగరవేశారు అనంతరం వారు మాట్లాడుతూకామ్రేడ్ లెనిన్ 1870 ఏప్రిల్ 22 లో రష్యాలో ఒల్గానది ఒడ్డున ఒక చిన్న పట్టణంలో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడని తల్లిదండ్రులు కూడా అభ్యుదయ భావాలు కలిగిన వారు కావటం కారణంగా సహజంగానే ఆ భావాలతో పెరిగినాడని తన అన్నను ఆదర్శంగా తీసుకొని కష్టపడుతూ చదువులో కూడా తోటి విద్యార్థుల కంటే ముందు వరుసలో నిలిచే వాడని చదువుకుంటూనే మార్క్సిజన్ని అధ్యయనం చేస్తూ కార్మికవాడలో గ్రామీణ ప్రాంతాలు పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో తిరుగుతూ ప్రజల వద్దకు వెళుతూ విషయాలు తెలుసుకుని వారికి సంబంధించిన రచనలు చేసేవాడని రష్యా ,చైనా కమ్యూనిస్టు పార్టీల విప్లవస్ఫూర్తితోనే ఇండియాలో వర్గ సంకర రాజకీయలను ఎండగడుతూ రివిజనిస్ట్ రాజకీయాలను విడనాడి అర్థవలస అర్థ భూస్వామ్య వ్యవస్థను కూలదోసి నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యసాధనగా చారిత్రక నేపథ్యంలో 1969 ఏప్రిల్ 22, సిపిఐ (ఎంఎల్) ఏర్పాటు ద్వారా ఇండియాలో విప్లవానికి బలమైన పునాదులు వేయడం జరిగిందని నక్సల్ బరి స్ఫూర్తితో దేశంలో



అనేక వర్గపోరాటాలు నిర్వహించి దేశానికి ఒక విప్లవ మార్గాన్ని అందించిందని,సిపిఐ ఎంఎల్ చూపించిన విప్లవ మార్గం సిద్ధాంతపరంగా సరైనదని నిరూపితమైనదనీ,రష్యా విప్లవాన్ని ఆదర్శంగా తీసుకొని భారతదేశంలో అనేక విప్లవాలు వెల్లివేత్తయని నాటినుండి నేటి వరకు అనేక ఆందోళన కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు విముక్తి కలిగే మార్గం చూపించిన ఎర్రజెండా అనేక లక్షల ఎకరాలు భూములు ఆదివాసులకు అందించిందని దున్నేవాడికే భూమి నినాదంతో వ్యవసాయకు విప్లవాన్ని విరుచుగా చేసుకొని అనేక పోరాటాలు నిర్వహించామని ఆ వెలుగులోనే సిపిఐ ఏం ఎల్ ప్రయాణిస్తుందని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పుట్ట సతయ్య,గజ్జి రవి, మామిడోజు వెంకటేశ్వర్లు, గద్దపాటి శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.




# పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి

### కేతేపల్లి మండల కేంద్రంలో కరపత్రాల పంపిణీలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ పిలుపు



**ప్రభాతవార్త కేతేపల్లి ఏప్రిల్ 22**సామాజిక విప్లవ వీరులు మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా 28 తేదీ సోమవారం సాయంత్రం ఐదు గంటలకు పెద్ద గడియారం సెంటర్లో జరిగే పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని,వంటెపాక కృష్ణ గారు పిలుపునిచ్చారు, ఈరోజు కేతేపల్లి మండల కేంద్రంలో కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వంటెపాక కృష్ణ, వంగూరి వెంకన్న, మాట్లాడుతూ మహనీయులు ఎదుర్కొన్న కుల వివక్షతలే వారిని శక్తివంతులుగా తయారు చేశాయని తాగే నీళ్లు చదువుకునే చదువు దగ్గర అవమానం ప్రారంభమై లెక్కకు దొరకని అంతరాలను చూశారని అన్నారు, అవమానాలు ఎదుర్కొన్న చోటనే హక్కులను సాధించుకోవాలనే సంకల్పంతో అంతరాలకు కారణమైన మూలాలను తొలగించారని తెలిపారు, అవమానాలు గురవుతున్న అణగారిన దళిత నిమ్న వర్గాల జీవితాలలో ఆత్మ గౌరవం మానవ విలువలు నింపడానికి స్వేచ్ఛ సమానత్వం న్యాయమనే భావనను బలమైన ఆయుధాలుగా ఎంచుకొని మానవతా పోరాటాలకు నాంది పలికారని తెలిపారు, నేడు వివక్ష లేని సమ సమాజ స్థాపన ధ్యాయంగా సామాజిక పోరాటాలకు పదును బెడుతూ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలనకై పోరాడుదాం అని పిలుపునిచ్చారు, జన జాతర సభకు ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపల్ చింతకింది కాసిం బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు,మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, తెలుగు అధ్యాపకురాలు ఎంజి యూనివర్సిటీ అనిత, నల్లగొండ పట్టణ ప్రముఖులు కవులు కళాకారులు సామాజిక ప్రజా సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు, పెద్ద ఎత్తున కల్చరల్ ప్రోగ్రామస్ ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ,వంగూరి వెంకన్న, పెరిక మల్లయ్య, గొలి ఎల్లయ్య, వెంకన్న, నాగయ్య, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ఇనుపాముల లో సమయపాలన పాటించని పల్లె దావఖాన సిబ్బంది

### డ్యూటీ డాక్టర్ గా చలామణి అవుతున్న ఆశా వర్కర్



**ప్రభాతవార్త కేతేపల్లి ఏప్రిల్ 22** అసలే ఎండలు మండిపోవడంతో వడదెబ్బతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వైద్యం అందంక ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి, కేతేపల్లి మండలం ఇను పాముల గ్రామంలో ప్రభుత్వ సబ్ సెంటర్లో వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు, ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఒకేఒక ఆశా వర్కర్ తప్పా మిగతా సిబ్బంది హాజరు కాలేదు, వైద్యాధికారి సమయపాలన, పాటించక పోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి, మంగళ వారం11.30 గంటలైన వైద్యాధికారి రాకపోవడంతో రోగులు ఉదయం 8 గంటల నుంచి నిరీక్షించారు,గత కొంతకాలం నుండి నల్గొండ జిల్లా కలెక్టర్ ప్రతిఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ నిర్వహించి, వైద్యాధికారితో పాటు సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు వైద్య సేవ లందించాలని ఆదేశించిన సిబ్బంది మారకపోవడం గమనార్హం, వైద్యురాలు సీట్లో కూర్చుని ఆశా వర్కర్ వైద్య చేస్తున్నారు, పదిమంది ఉండాల్సిన సిబ్బంది ఒక్కరే ఉండడం తో వచ్చిన పేషెంట్లు ఇబ్బంది పడ్డామని గ్రామస్తులు వీరిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

చిట్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యమైన అందించాలని ఎంఈఓ సైదా నాయక్ అన్నారు. మంగళవారం ప్రభుత్వం ఏజెన్సీలకు అందజేశారు. వడ్డేపల్లి సరిత, మేకల వరలక్ష్మి, మేడి ప్రవళిక, గుడిపాటి జాన్, రంగరాజు జయకాంత్ యాదమ్మ తదితరులు ఉన్నారు.

# యోగా సాధనతో ఆనందం, ఆరోగ్యం

చిట్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతినిత్యం యోగా సాధన చేయాలని ఆయుష్ డిపార్ట్మెంట్ చిట్యాల హోమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తయ్యబా అన్నారు. చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయుష్ డిపార్ట్మెంట్ హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవులు ఉన్నందున ప్రతినిత్యం యోగా సాధన చేసుకునేందుకు గాను అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వ హించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు యోగా చేసి ఆరోగ్యంగా ఆనందంగా ఉంటూ సాధన చేయాలని ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థులు నిత్యం చదువు పట్ల ధ్యాస నిలిపేందుకు ధ్యానాన్ని సాధన చేయాలని సూచించారు యోగా శిక్షకులు బజరంగ్ ప్రసాద్ వైష్ణవిలు పలు యోగాసనాలను ప్రదర్శించి వాటి సాధన తో కలిగే ప్రయోజనాలను ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి మాధవి, హోమియో డిస్పెన్సరీ ఫార్మసిస్ట్ సరిత, ఫిజికల్ డైరెక్టర్ జానకి, ఉపాధ్యాయులు మధుమతి శ్రీనివాస్ పద్మజ కోణం శ్రీనివాస్ కవిత సైదులు ప్రసన్న శైలజ శంకరయ్య సౌమ్య శ్రీనివాస్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతోనే ఆరోగ్యకరమైన జీవితం

### ఏఎంసీ చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి అన్నారు. పోషణ పక్షోత్సవాలలో భాగంగా మంగళవారం చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు మొదటి వెయ్యి రోజుల సంరక్షణ, పౌష్టికాహారం ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహారం అందించడం వల్ల పుట్టిన బిడ్డ భవిష్యత్తుకు అది పునాది అవుతుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆకుకూరలు, చిరుధాన్యాలు, రాగులు, సజ్జలు, మునగాకు బెల్లం, శనగలు మొదలైనవి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బూరుగు అరుణ, అక్కెనపల్లి ఇందిరా, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి, హెల్త్ అసిస్టెంట్ నాగరాణి, పంచాయతీ కార్యదర్శి పరమేష్, డాక్టర్ భవాని, ఆశా కార్యకర్త రజిత పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

### నార్కట్ పల్లి సీఐ కె. నాగరాజు



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** రోడ్డు భద్రత నియమాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నార్కట్ పల్లి సీఐ కె. నాగరాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్స వాలలో భాగంగా మంగళవారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో చిట్యాల పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. వాహనం నడిపే ప్రతిఒక్కరూ తన ప్రాణంతోపాటు ఇతరుల ప్రాణాన్ని రకించేందుకు రోడ్డు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని అన్నారు. జాగ్రత్తగా రోడ్డు దాటడం, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. ద్విచక్రవాహనంపై ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. వీటి ద్వారా వీలైనంత వరకు ప్రమాదాలను నివారించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు




**వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి ,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త ఏప్రిల్ 22** మంగళవారం మంత్రి హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ .శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి భూ భారతి , ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూ భారతి చట్టం పై జిల్లాలలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులపై జిల్లా కలెక్టర్ల అభిప్రాయాన్ని మంత్రి కోరిన సందర్భంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన పరిశీలనలను మంత్రికి వివరిస్తూ నల్గొండ జిల్లాలో మొత్తం 33 మండలాలకు గాను, ఇప్పటివరకు 11 మండలాలలో భూ భారతిపై అవగాహన సదస్సులు పూర్తి చేయడం జరిగిందని , ఆయా మండలాలలో సదస్సుల నిర్వహణ సందర్భంగా, ప్రత్యేకించి దేవరకొండ, నాగార్జునసాగర్ వంటి నియోజకవర్గాలలో డి ఫామ్ పట్టాలు, ఆన్ సైన్డ్ ఖాతాలు,మ్యుటేషన్ల కు సంబంధించి సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు . ఈ విషయాలన్నింటిపై త్వరలోనే పైలెట్ ప్రాజెక్టు జిల్లాల కలెక్టర్లతో నిర్వహించే సమావేశంలో సమీక్షించి తగు చర్య తీసుకుంటామని మంత్రి తెలిపారు. తక్కిన జిల్లాలలో ఎంపిక చేసిన పైలెట్ మండలాలలో చేపట్టే భూ భారతి చట్టం అమలుపై రెండు రోజులపాటు హైదరాబాదులో వర్క్ షాప్ నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించిన అనంతరం వర్క్ షాపు వివరాలు తెలియజేయడం జరుగు తుందని, ఈలోగా పైలెట్ మండలాల నుండి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్లను వర్క్ షాప్ కు పంపించేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో డి ఫామ్ పట్టాలకు సంబంధించి ఒరిజినల్ గా ఉన్న భూమి , పట్టాలు ఇచ్చిన భూమి, తదితర పూర్తి వివరాలను తయారు చేయాలని తెలిపారు. భూభారతి అవగాహన సదస్సుల అనంతరం పైలెట్ మండలాలతో పాటు, తక్కిన మండలాలలో సైతం భూ భారతి చట్టం అమలుకు సంబంధించి నిర్వహించే వర్క్ షాపు అవసరాన్ని ఆయన జిల్లా కలెక్టర్ల ద్వారా అడిగి






తెలుసుకున్నారు. ఈ నెల 30 నాటికి పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, ఈ 4 పైలెట్ మండలాల అనుభవంతో భూ భారతి చట్టాన్ని ఇంకా పకడ్బందీగా అమలు చేయడం జరుగు తుందని తెలిపారు. భూ భారతి చట్టం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని అమలు చేసే బాధ్యత పూర్తిగా అధికారులపై ఉందని, అందువల్ల అధికారులు చట్టం పట్ల పూర్తిగా లోతుకు వెళ్లి అధ్యయనం చేసి రైతులకు మేలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల సమీక్ష సందర్భంగా మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ప్రతి 200 ఇండ్లకు ఒక గెజిటెడ్ అధికారి నియామకం, నియోజకవర్గాల వారిగా ఇన్చార్జి అధికారుల నియామకం, ఆయా గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తూ ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జాబితాల తయారీ , తదితర విషయాలపై ఆయన సమీక్షించారు. సాధ్యమై నంత త్వరగా ఇండ్ల కేటాయింపులు చేసి ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జాబితాలను పంపించా లన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పనులకు రెవెన్యూ, తాగునీటి సరఫరా శాఖల సిబ్బంది సేవలను తీసుకోవద్దని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పరిశీలన పూర్తి నాణ్యతగా ఉండాలని, జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను అందుబాటులో ఉంచాలని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా ఐదు లక్షల రూపాయలను ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు, ప్రజలకు తెలియజేయాలని, ఇదే విషయమై ప్రతి మండలంలో ఒక నమూనా ఇంటిని కట్టించడం జరిగిందని, అవసరమైతే ఆ నమూనా ఇండ్లను చూపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు . పట్టణ ప్రాంత లబ్ధిదారులు పట్టణాలకు 5,6 కిలోమీటర్ల దూరంలో ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తే వెళ్లేందుకు సుముకత చూపకపోవడం వపట్టణ ప్రాంతంలోని మురికివాడల్లో కనీసం 500 ఇండ్లు ఒకే చోట నిర్మించే విధంగా జిల్లా అధికారులు గుర్తించాలని, ప్రత్యేకంగా పూర్వపు ఉమ్మడి జిల్లా కేంద్రాలలో మూడు అంతస్తుల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మే 5 లోగా ఇదివరకే నిర్దేశించిన ప్రక్రియ మొత్తం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని కూడా వెంటనే చేపట్టాలని, వర్షాకాలం ప్రారంభమవుతే లబ్ధిదారులు ఇబ్బంది పడతారని తెలిపారు. నిర్దేశించిన సమయంలో గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి తక్షణమే నిధులు విడుదల చేయడం జరుగుతుందని, ప్రతి శనివారం సంబంధిత జిల్లా కలెక్టర్లు వివరాలను అప్లోడ్ చేస్తే ప్రతి సోమవారం గృహ నిర్మాణ శాఖ సెక్రెటరీ ద్వారా నిధులను విడుదల చేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి ఆయా అంశాలపై సూచనలు చేశారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి,రెండవ యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## హోమ్ గార్డ్ వెంకటేశ్వర్లు ని సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర ప వార్

*నల్గొండ. ప్రభాతవార్త .వార్త ఏప్రిల్ 22*



జిల్లా పోలీస్ శాఖలో నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో హోమ్ గార్డ్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న ఆర్.వెంకటేశ్వర్లు ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి ఘనంగా సత్కరించి పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాటా డుతూ పోలీస్ శాఖ లో హోమ్ గార్డ్ గా 33 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీరు పోలీస్ శాఖలో అందించిన సేవలు అనుభవాలు చాలా అవసరం ఉంటాయని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం కుటుంబ సభ్యులు వివరాలు తెలుసుకుని పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, హోమ్ గార్డ్ ఆర్. ఐ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్. ఐ సంతోష్, ఆర్.యస్.ఐ శ్రావణి హోమ్ గార్డ్ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్లో బుడిగె జాహ్నవి ప్రతిభ

*కట్టంగూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*



కట్టంగూర్ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బుడిగె సైదులు గౌడ్ అనూష దంపతుల కుమార్తె బుడిగె జాహ్నవి మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో 990 మార్కులు సాధించి చక్కటి ప్రతిభను కనబరిచింది. కాగా జాహ్నవి పదవ తరగతి ని నల్గొండ పట్టణంలోని ఎస్పార్ పాఠశాలలో చదివి 10/10 జిపిఎస్ సాధించింది. ఇంటర్మీడియట్ను హైదరాబాద్ పట్టణంలోని ఎల్బీనగర్ లోనిశ్రీ చైతన్య కళాశాలలో బైపీసీ విభాగంలో చదివి 990 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా బుడిగె జాహ్నవిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*డిండి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*



గర్భిణీలు, బాలింతలు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ రమణ అన్నారు. మంగళవారం రోజున మండల పరిధిలోని కందుకూర్ సెక్టార్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు లబ్ధిదారులకు వివిధ రకాల పౌష్టికార ప్రాముఖ్యతను వివరించారు. పౌష్టికాహారం అందించడం వల్ల పుట్టిన బిడ్డ భవిష్యత్తుకు ఆది పునాది అవుతుందని తెలిపారు. అదేవిధంగా 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణిగా నమోదైనప్పటినుండి ప్రసవించిన తర్వాత బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేంతవరకు తల్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు బాలింత తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా అన్యువల్ డే వేడుకలు

*డిండి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా డిండి మండలం స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలలో బుధవారం పీఎంశ్రీ లో భాగంగా అన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత చదువు యొక్క ఆవశ్యకతను మంచిగా చదువుకొని ఉన్నత రంగాలలో రాణించాలని ఆయన అన్నారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత ఉద్యోగ స్థాయిలో డాక్టర్లుగా, లెక్చరర్స్ గా ఐఐటి కాలేజీలలో ఉన్నత చదువులు చదువుకొని మంచి రంగాలలో రాణించినారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్, శ్రీలత, బిచ్చయ్య, రమా, సుశీల, వెంకటేశ్వర్లు, ఎన్ విజయ్, సోమయ్య, చెన్నయ్య, రవి, బాలకృష్ణ, విజయ్, రాజు రమేష్, శ్రీను శ్రీలత, రూంషా, జ్యోతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*



మున్సిపాలిటీ నుండి తొమ్మిదవ వార్డుకు చెందిన షేక్ హుస్సేన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆగు అశోక్ పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆవుల ఆనంద్, కె.ఆర్ యాదవ్, తోటకూరి అనిల్, అమరోజు మల్లేష్, ఏళ్ల నరేందర్, దోనూర్ హనుమంత రెడ్డి తదితరులు ఉన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వ విప్ ఆదేశాలు

## ట్రాక్టర్ల యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి హెచ్చరికలు జారీ చేసిన పోలీసులు కుంటి సాకులతో కొనసాగుతున్న ఇసుక మాఫియా దందా





*రాజాపేట ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

రాజపేట మండలం లో ఇసుక అక్రమ రవాణా రచ్చ రోజూ కొనసాగుతుంది. రెవెన్యూ అధికారుల నిరక్ష ్యం, వ్యవహరిస్తున్న తీరు అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోంది. సొంత ఇంటి నిర్మాణాల కోసం ఇసుక అనుమతి గగనతరమైపోయింది. రేణికుంట, బేగంపేట వాగు నుండి అక్రమ ఇసుక రవాణా చోరుగా సాగుతోందని చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మండల ప్రజలు, రైతులు వివిధ పార్టీల బాధ్యులు ఫిర్యాదు చేశారు. బావుల వద్ద డంపులు ఏర్పాటు చేస్తున్న అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లను వెంటనే సీజ్ చేయాలని ఎవరు చెప్పిన ఉపేక్షి ంచేది లేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పోలీసులను ఆదేశించారు. ట్రాక్టర్ల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి ఏసీపీ తో హెచ్చరికలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సోమవారం సాయంత్రం ట్రాక్టర్ల యజమానులతో సమావేశమైన సీఐ కొండలరావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కాగా రాత్రి వేళల్లో అనుమతులు లేకుండానే జేసీబీ పెట్టి వాగులు తోడుతుండడంతో రవాణా సాగడంతో రేణిగుంట, బేగంపేట ఇతర ప్రాంతాల్లో మాఫియా గా తయారై అధికారులకు అటు పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మార్చి 10న గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు... మార్చి పదవ తేదీన జెసిబి లతో వాగులో ఇసుకను తోడుతున్నారని గ్రీవెన్స్ డే లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డికి బేగంపేట, రేణికుంట రైతులు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఆగకుండా వాగు పరిసరాల రైతులను బెదిరిస్తూ వారి భూముల నుంచి పంట పొలాలను సైతం తొక్కుకుంటూ ట్రాక్టర్లు రాత్రిపూట నడిచిన సందర్భాలు ఉన్నాయని రైతులు తెలిపారు. ఆపడానికి వెళ్ళిన వారి మీదికి ఎక్కించి తొక్కేస్తామంటూ బెదిరించిన సందర్భాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని బోర్లు ఎండిపోతున్నాయని రైతులు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో వారిని బెదిరిస్తున్నారని వాపోయారు. సిసి రోడ్లు ఇతర పనుల ముసుగులో రవాణా? గ్రామాల అభివృద్ధి కొరకు సిసి రోడ్లు, ఇతర ప్రభుత్వం మంజూరు చేసిన బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ పేరుమీద పర్మిషన్లు తీసుకుని అక్రమంగా రవాణా చేస్తున్నట్టు పలు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్లలో రెడ్మిక్స్ ద్వారానే సిసి రోడ్లు పోసినప్పటికీ ఇసుక పర్మిషన్లు తీసుకున్న సందర్భంగా ఉన్నాయని ఎవరు సహకరిస్తున్నారు? అర్థం కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. నాలుగు ట్రిప్పుల పర్మిషన్కు 10 ట్రిప్పులు రవాణా చేస్తున్న సందర్భాలు ఉన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. 24 గంటలు పూర్తిగా నిఘా వేసి అక్రమంగా ఇసుక తరలించే వారేవరైనా ఉపేక్షి ంచవద్దని, పైరవీలను పక్కకు పెట్టాలని వాల్టా చట్టం కింద కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సూచించారు. గంధమల్ల చెరువు నింపి 90 రోజులు చెరువు లు నింపేందుకు ఆలేరు నియోజకవర్గంలో వాగు పారితే ఇసుక తోడడం సహించరానిదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి భవిష్యత్తు తరాల కోసం అన్ని పార్టీల నాయకులు సహకరించి రవాణాని అరి కట్టాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సూచించారు. చాలాన్లు లేకుండానే అడ్డగోలు అక్రమ ఇసుక అనుమతులు, ఫోర్జరీ సంతకాలతో ఇసుక రవాణా కొనసాగడం పట్ల తాసిల్దార్ కార్యాలయంలో కొందరి అధికారులపై అనుమానాలు బలమవుతున్నాయి. ఇప్పటికైనా వాల్టా చట్టం రాజపేట మండలంలో అమలుచేసి భవిష్యత్తు తరాలకు ఇసుక భూగర్భ జలాలు అడుగంటి పోకుండా చూడాల్సిన అవసరం

## జీరో ఫైర్ యాక్సిడెంట్‌తో పని చేయాలి



*మేళ్లచెరువు ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన అగ్నిమాపక నియంత్రణ ముగింపు వారోత్స వాల సభలో పా ్లంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు అంతా ఈ సంవత్స రం జీరో ఫైర్ యాక్సి డెంట్‌తో శ్రద్ధగా పనిచేయాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా సూత్రాలను, అన్ని రకాల జాగ్రత్తలను శ్రద్దగా పాటించాలని, కాలనీలోగల నివాస గృహాలలో మహిళలు, చిన్నారులు గ్యాస్ వాడకంలో అనేక జాగ్రత్తలు పా టించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా నివాస గృహాలలో కూడా శ్రద్ధగా భద్రతను పాటించాలని కోరారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని ప్రమాదాల నివారణ గురించి నిర్వహించిన వా ్యసరచన, డ్రాయింగ్, వక్తృత్వ ఉపన్యాసములు, వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అ ందజేశారు. ఈ కార్య క్రమాలలో పరిశ్రమ అధికారులు శ్రీరాం, లక్ష్మయ్యతోపాటు అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కుటుంబ సభ్యులు, మహిళలు, చినా ్నరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే

*నేరేడుచర్ల ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



నేరేడుచర్ల సెక్టర్ పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షంలో భాగంగ మంగళవారం గ్రాడ్యు యేషన్ డే కార్యక్రమం నిర్వహిం చారు , నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3,4,5,6, దిర్శించర్ల, ముసొడ్డు తండా, పులగం బండ తండా, నర్స యగూడెం అంగన్వాడి కేంద్రాల లో గ్రాడ్యువేషన్ డే నిర్వహించారు ఐసిడిఎస్ సూపర్ వైజాగ్ ఎన్ రాజ్యలక్షి ్మ ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు పరిశీలన పత్రంతోపాటుగా అసెస్మెంట్ కార్డు అందజేశారు ఈ కార్యక్రమా లలో అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు తల్లిదండ్రులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఇంటర్‌లో బాలికల గురుకుల విద్యార్థినిల ప్రతిభ



*నేరేడుచర్ల ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

ఇంటర్ మిడియట్ ఫలితాలలో గుడు గుంట్ల పాలెం మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సి పాల్ కె అనుకరణ తెలిపారు, ఇంటర్ మొదటి సంవత్స రం ఫలితాలలో ఎంపీసీలో 470 మార్కులకు గాను బి జ్యోస్నా461, కే వసంత రామలక్షి ్మ 460, కే పూజిత 450, బీపీసీలో 440 మార్కులకు గాను జీ వాణి 430, ఎన్ సాత్విక 429, ఎస్ వాసవి 420, ద్వితీయ సంవత్స రం ఎంపీసీలో 1000 మార్కులకు గాను కే మధులత 962, జి ఉమా 948, బీపీసీలో బి సంధ్య 966, వై స్నేహ 960 మార్కులు సాధించినట్లు, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, జూనియర్ అధ్యాపకులను ఆమె



అభినందించారు

## ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ ప్రతిభ

*తుర్కపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో మంగళవారం ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచారు. ఎంపీసీ ద్వితీయ సంవత్స రంలో 1000 మార్కులకు గాను కోడూరి ఉష 963 మార్కులు, డి అఖిలకు 950 మార్కులు, బైపిసి ద్వితీయ సంవత్స రంలో సంకరి మానస 897, తాటికొండ చైతన్య 893, సీఈసీ లో వంకరి భార్గవి 897 మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్స రం బైపీసీలో 470 మార్కులకు 461 మార్కులు ఆకుల సాయి వాణి, ఎడపల్లి శ్రీజ 453, బైపిసి లో గుగులోతు శిరీష 383, పులిగిల్ల రాణి 331, సిఇసి లో బింగి మానవిత 484 , పాండవుల చరిత 466 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సి పల్ శోభారాణి, ఉపాధ్యాయులు అభినందించారు

## సర్కారు బడికి రండి నాణ్యమైన విద్య పొందండి



*నేరేడుచర్ల ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిర్వహిస్తున్న సర్కారు బడిలో విద్యను అభ్యసించి నాణ్యమైన విద్యను పొందాలని నేరడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు కోరారు, మంగళవారం నేరేడుచర్ల పట్టణము ఆవాస ప్రాంతాలలో ముందస్తు బడిబాట కార్యక్రమంలో ర్యాలీ, ఇంటింటి ప్రచారంనిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు అనుభవజ్ఞులు, సమర్థవంతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతుల నిర్వహణ, కంప్యూటర్ శిక్షణ, పాఠశాలలో గల మోలిక వసతులు, పోషకాలతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనం, రెండు జతల ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, పాఠశాల పీయంశ్రీ స్కీమ్ నకు ఎంపిక ద్వారా విద్యా, వైజ్ఞానిక పరిశోధక, వ్యవసాయ క్షేత్ర పర్యటనలు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని వివరించారు, పలు కార్యక్రమాల నిర్వహణ, దాతల సహకారంతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్, క్రీడా వస్తువులు, క్రీడా దుస్తులు పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతుల నిర్వహణ, స్టడీ మెటీరియల్, అల్పాహారం అందించుట, సీసీ కెమెరాల ద్వారా పిల్లల భద్రతకై నిరంతర పర్యవేక్షణ గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారుఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్ ఖాన్, జానకిరాములు, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహరావు, మాధవి, నాగమణి, అర్జున్, వెంకటేశ్వర్లు, భానుమతి, జానయ్య, కొణతం వెంకటరెడ్డి, భిక్షోజీ, యాదగిరి, రామమూర్తి, బాలు, శ్రీనివాస రెడ్డి, శ్రీనివాస రావు, లాల్ సాహెబ్, విజయ లక్షి ్మ, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన గరిడేపల్లి విద్యార్థులు

*గరిడేపల్లి, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :*





మంగళ వారం వెలువడిన ఇంటర్ మొదటి సంవత్స ర ఫలితాల్లో గరిడేపల్లి మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. పొనుగోడు గ్రామానికి చెందిన అనంతు జస్వంత్, కాల్వపల్లి గ్రామానికి చెందిన నిడిగొండ యశస్విని ఇంటర్ మొదటి సంవత్స రం ఫలితాల్లో 470 మార్కులకు 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటారు. జస్వంత్ నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ 5 నుంచి 10వ తరగతి వరకు చలకుర్తిలోని నవోదయ పాఠశాలలో విద్యనభ్యసించారు. ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్స రం హైదరా బాదు లోని రావిరాల బ్రాంచ్ నారాయణ కళాశాలలో చదువుతు న్నాడు. జస్వంత్ తల్లిదండ్రులు అనంత్ అంజయ్య అనిత లు పేద కుటుంబానికి చెందిన వారు. అంజయ్య మాట్లాడుతూ తాను కష్టపడి తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలని పట్టుదలతో ఉన్నట్లు తెలిపారు. ఇక కాల్వపల్లి గ్రామానికి చెందిన నిడిగొండ యశస్విని అనంతగిరి గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి పదవ తరగతి వరకు కోదాడ సమీపంలోని అనంతగిరి గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించింది. యశస్విని తల్లితండ్రులు నిడిగొండ కనకయ్య పద్మ మధ్య తరగతి కుటుంబానికి చెందినవారు. కనకయ్య రాయినిగూడెం కోఆపరేట్ బ్యాంకు సీఈవోగా పనిచేస్తున్నారు. ఆడపిల్ల అయినప్పటికీ ఉన్నత చదువులు చదివిస్తానని ఆయన తెలిపారు. తమ పిల్లలు ఈరోజు రాష్ట్రంలో టాపర్ గా నిలిచినందుకు ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు అనంతు అంజయ్య అనిత, నిడిగొండ కనకయ్య పద్మ లు తెలిపారు.

## జ్ఞానం అందించే ప్రదేశం గ్రంథాలయం

*ఆలేరు, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త).*

గ్రంథాలయాలు జ్ఞానం అందించే ప్రదేశాలు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలి, అని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ గ్రంథాలయంలో ఆయన స్వంత నిధులతో పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రంథాలయం ద్వారా విద్యార్థులు స్వయంగా చదువుకునే శక్తిని పొందుతారు. అవసరమైన సమాచారాన్ని

# తాగు నీటి సమస్య పరిష్కారానికి బోరు మంజూరు

మిర్యాలగూడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని 8వ వార్డు ప్రకాష్‌నగర్‌కాలనీలో గల శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, మహంకాళి అమ్మవారిదేవస్థానం, వార్డు ప్రజల తాగునీటి సమస్యపై వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అంగోత్ చక్రీనాయక్, పట్టణ కాంగ్రెస్‌అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి సహకారంతో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) తాగునీటిసమస్య పరిష్కారం కొరకు బోరును మంజూరు చేశారు. మంగళవారం మంజూరైన బోర్‌ను వేణుగోపాల్‌రెడ్డిస్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. అందుకు వార్డు ప్రజలు ఎమ్మెల్యేతో పాటు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ లావూరి రవినాయక్, సామాజిక మాధ్యమంకన్వీనర్ పాతూరి శరత్, దేవస్థాన కమిటి సభ్యులు కమలనాయక్, మధునాయక్, జగన్‌నాయక్,



భాస్కర్‌నాయక్, అనిల్‌నాయక్, పంతు, శంకర్‌నాయక్, లాలునాయక్, బాలునాయక్, పద్దునాయక్, కాంగ్రెస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ రాష్ట్రస్థాయిలో కేఎల్ఎన్ విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త







రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ప్రకటించిన ఇంటర్ వార్షిక ఫలితాల్లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ కళాశాలవిద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చాటారు. కళాశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ తెలిపినవివరాల ప్రకారం జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎస్‌కె.అస్రా 468/470, బైపిసి విభాగంలో కె.మేఘన 438/440మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచినట్లు తెలిపారు. అదే విధంగా జూనియర్ ఎంపిసిలో 40మంది విద్యార్థులు460పైగా, పదిమంది విద్యార్థులు 430పైగా, సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 20మంది, బైపిసి విభాగంలో15మంది 980 మార్కులకు పైగా మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో కళాశాలను ప్రథమస్థానంలో నిలిపినట్లుఅయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన అనంతరం యాజమాన్యమే అధ్యాపకబృందంగా వ్యవహరిస్తూ విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో ప్రణాళికబద్ధంగా విద్యార్థులపై వ్యక్తి గత శ్రద్ధను కనపరుస్తూవారిపై ఎలాంటి మానసిక వత్తిడి పడకుండా పరీక్షలకు సన్నద్ధం చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రతిభకనబర్చిన విద్యార్థులకుమిఠాయిలు తినిపించారు. ఇంటర్‌తో పాటు ఐఐటి, నీట్, ఎంసెట్‌లో అధిక సీట్లు సాధిస్తున్న సంస్థ కెఎల్ఎన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పిఎల్ఎన్‌రెడ్డి, టి.నరేందర్‌రెడ్డి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, చైతన్యఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మోటార్,స్టార్టర్లు,వైర్ల దొంగతనాలపై చర్యలు తీసుకోవాలి.

వేములపల్లి, ఏప్రిల్ ప్రభాతవార్త:



మోటార్ స్టార్టర్లు వైర్ల దొంగతనాలపై చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాసంగి వరి కోతలు పూర్తి అయిన తర్వాత రైతులు వ్యవసాయ బావుల మోటార్లు, స్టాటర్లకు సంభందించిన సామాగ్రి పొలాల వద్దే ఉంచారు. ఇది గమనించిన కొంతమంది కరెంట్ పనులు తెలిసిన వాళ్ళు మద్యం,జూదానికి అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. మరీ ముఖ్యం రహదారులకు అందుబాటులో ఉన్న పొలాల్లో రాగి కేబుల్స్,ఫీజులు,వైర్లు, స్టార్టర్ పెట్టెలు వేలాది రూపాయలు విలువ చేసే సామాగ్రిని దొంగిలించి అతి తక్కువ ధరలకే అమ్ముకొని జల్సాలు చేస్తున్నారు. ఇటీవల మొల్కపట్నం గ్రామానికి సంబంధించిన రైతులు పాదూరు శశిధర్ రెడ్డి,కందిమళ్ళ రవీందర్ రెడ్డి,పందుల చిన సైదులు, ఇంద్రసేనారెడ్డి, దుర్గాప్రసాద్, ప్రభాకర్ రెడ్డి,సిహెచ్ అంజిరెడ్డి, అయితగాని వెంకన్న,బొమ్మగాని వెంకన్న మరియు మరి కొంతమంది రైతుల యొక్క సామాగ్రి చోరీకి గురయ్యాయి.ఈ దొంగతనాలు అదే గ్రామానికి సంబంధించిన కరెంట్ పని చేసే ఒకరిద్దరు వ్యక్తులను వారి ప్రవర్తనలో మార్పు వలన రైతులు అనుమానిస్తున్నారు.మిగతా గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి ఉంది కాబట్టి రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని మరియు ఈ విషయంలో పోలీసు శాఖ వారు కూడా కఠినంగా వ్యవహరించాలని కోరినారు.ఈ సమావేశంలో సీపీఎం సోషల్ మీడియా మండల కన్వీనర్ పతాని శ్రీను,నాయకులు పుట్ట సంపత్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టి పి ఆర్. పశు సంపదను సంరక్షించుకుందాం

త్రిపురారం. ప్రభాతవార్త:

వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రధాన భూమిక పోషించే పశుసంపద పరిరక్షణలో రైతులు అప్రమత్తతో వివరించి వాటికి ముందస్తు టీకాలతో వ్యాధులను నివారించవచ్చని మండల పశువైద్యాధికారి డాక్టర్ చందూరి నాగేంద్ర తెలిపారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకా కరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం త్రిపురారం, అంజన పల్లి గ్రామాలలో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 34 తెల్లజాతి, 394 నల్లజాతి పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. మద్ది శశికళ, సిబ్బంది రాం కోటి, అసీమ్, పశు మిత్ర రేణుక, గోపాల మిత్రలు సైదులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అభినందనలు తెలిపారు.

## వికలాంగునికి వీల్ కలెక్టర్ సహాయంతో చైర్ అందజేత

తిరుమలగిరి ఏప్రిల్ 22 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలం తాటిపాములగ్రామానికి చెందిన నక్క లింగయ్య యాదవ్ వికలాంగునిగా ఉన్నాడు. 2020 సంవత్సరం లో 100 శాతం శారీరక వికలాంగునిగా డాక్టర్ ధృవీకరణ పత్రం కలిగి ఉన్నాడు. కానీ ఇంతవరకు లింగయ్యకు వికలాంగుల పింఛన్ రావడం లేదని, కనీసం కూర్చోవడానికి వీల్ చైర్ కూడా అధికారులు అందించకపోవడంతో తాటిపాముల గ్రామానికి చెందిన కోలా రమేష్ గౌడ్ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వికలాంగ నక్క లింగమలకు కు తక్షణమే వీల్ చైర్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో వెంటనే మంగళవారం నాడు బాధితునికి వీల్ చేయడం అందించారు.

మిర్యాలగూడ వార్త

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య -ప్రధానోపాధ్యాయురాలు మౌనిక

మిర్యాలగూడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుమౌనిక అన్నారు. మంగళవారం ముందస్తు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగాఅడవిదేవులపల్లిలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుమౌనిక, ఉపాధ్యాయురాలు నసీమునిసాబేగం, శారదాలు కలిసి బడిఈడు పిల్లల ఇంటింటికి ర్యాలీగా వెళ్లిప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలపై పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యా, దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్నం భోజనం, పుస్తకాలు అందించడంతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా చేస్తున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమంలో అదర్శకమిటి చైర్మన్ మల్లేశ్వరి,అంగన్‌వాడీ టీచర్ రేణుక, అయా గిరిజతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాలీలో పాల్గొన్నారు.

## లెనిన్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

-రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్

మిర్యాలగూడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త




లెనిన్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అన్నారు.లెనిన్ 155వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లెనిన్ పెట్టుబడిదారి విధానపు అత్యున్నత దశగా సామ్రాజ్యవాదమనిభావనలను తీసుకొచ్చి ద్రవ్య పెట్టుబడి రూపాలను అవిష్కరించి మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసిన దిశాలి అన్నారు.అయినా చెప్పిన మాటలన్నీ నేటి సమాజంలో అమలవుతున్నాయని, సామ్రాజ్యవాదం ద్రవ్యపెట్టుబడి విశ్వరూపం దాల్చిప్రపంచీకరణ పేరిట పెత్తనం చేసి ఇప్పుడు అంతర్గత సంక్షోభంలో కూరకపోయిన తీరు అమెరికా నుండి తెలుగు రాష్ట్రాల్లోరొయ్యల వ్యాపారం వరకు కనిపిస్తేనే ఉందన్నారు. అయన మార్గంలో నడిచిప్పుడే సమ సమాజం నిర్మాణమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం వన్,టూటౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, జిల్లా నాయకులు రవినాయక్,శశిధర్‌రెడ్డి, అయూబ్, కోటిరెడ్డి, పతాని శ్రీను, లక్ష్మీనారాయణ, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్లు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక కోసం ఈనెల 25న జరిగే ఎన్నికలలో భాగంగా నిర్వహించిన నామినేషన్ల గడువు మంగళవారం సాయంత్రం ముగిసినట్లు ఎన్నికల అధికారులు ఎం.ఎస్.రాఘవరావు, వట్టికూటి అంజయ్యలు తెలిపారు. అధ్యక్ష పదవికి సాముల రాంరెడ్డి,జక్కుల వీరయ్య,నట్టె సత్యనారాయణ,కుక్కడపు బాలకృష్ణలు, అలాగే ఉపాధ్యక్ష పదవికి జక్కుల నాగేశ్వరరావు,కానూరు ప్రదీప్తి,కుక్కడపు సైదులు,ప్రధాన కార్యదర్శి పదవికి చెనగాని యాదగిరిగౌడ్,కానూరు ప్రదీప్తి,భూక్య నాగేశ్వరరావులు, అలాగే సంయుక్త కార్యదర్శి పదవికి ఆర్.వెంకటరమణారెడ్డి,కొట్టు సురేష్,మద్దుల నాగేశ్వరరావు, గ్రంధాలయ కార్యదర్శి పదవికి కొణతం శ్రీనివాసరెడ్డి,చిత్రం విశ్వనాథం,ఉదారి యాదగిరిలు పోటీలో ఉన్నారన్నారు. అలాగే కోశాధికారి పదవికి ఉప్పల గోపాలకృష్ణమూర్తి,నీలం విజయదుర్గలు,సాంస్కృతిక కార్యదర్శి పదవికి గుగులోతు వెంకటేష్ నాయక్,గొల్లగోపు నవీన్,దొంతిరెడ్డి నారాయణరెడ్డి,చెనగాని మహేష్‌లు పోటీలో ఉన్నారని తెలిపారు. 5 కార్యవర్గ సభ్యుల పదవికి ధూళిపాల శ్రీనివాసరావు,కమతం నాగార్జున,బాణోతు శంకర్,చిట్టిపోతుల రమేష్,రామినేని వెంకటేష్,గొట్టె ప్రశాంత్,షేక్ సైదా హుస్సేన్,షేక్ మౌలాబిలు నామినేషన్‌లు దాఖలు చేశారని అన్నారు. బుధవారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని అనంతరం నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన తర్వాత పోటీలో ఉన్న ప్రధాన అభ్యర్థుల జాబితా తెలియజేస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు.



## మంచినీటి ట్యాంక్ చుట్టూ చెత్తా చెదారం

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని 19, 21 వార్డుల పరిధిలో ఉన్న వ్యవసాయ కార్యాలయం పక్కన ఉన్న మంచినీటి ట్యాంక్ పరిసరాలు మొత్తం చెత్తా చెదారంతో నిండి పోయి దుర్వాసన వస్తుందని శానిటేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు స్థానికులు పేర్కొంటున్నారు. నిత్యం వందలాదిమంది వార్డులో ఉన్న పేద కుటుంబాలవారు ఈ మంచినీటి ట్యాంక్ నుంచే త్రాగునీరు తీసుకుని వెళతారని ఈ ట్యాంక్ పరిసరాలు మొత్తం చెత్తా చెదారంతోపాటు పిచ్చి మొక్కలు,కంపచెట్లతో నిండిపోయి పందులు, కుక్కల ఆవాసంగా మారిందని వారు తెలిపారు. అధికారులు మంచినీటి ట్యాంక్ పరిసరాలు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లేలా చర్యలు తీసుకోవాలని స్థానిక వార్డ్ సమీప ప్రజలు పేర్కొంటున్నారు.

## ఇంటర్ ఫలితాలలో మైనార్టీ







## గురుకుల విద్యార్థుల ప్రతిభ

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల అండ్ కళాశాల విద్యార్థులు మంగళ వారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో మంచి ఫలితాలు సాధించారు. కళాశాలకు చెందిన సీఈసి మొదటి సంవత్సరం చదువుతున్న బలుపునూరి మధుప్రియ 500 మార్కులకు గాను 486 మార్కులు సాధించగాషేక్ ఆఫ్రిన్ 500 మార్కులకు గాను 469 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. అలాగే ఎంఈసిలో గొల్లగోపు కావేరి 500 మార్కులకు గాను 407 మార్కులు, మీసాల ఝాన్సీరాణి 388 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ రెహనాబేగం తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో షేక్ నాజియా సీఈసి విభాగంలో 1000 మార్కులకుగాను 906, అలాగే కె.నందిని 878 మార్కులు, ఎంఈసి విభాగంలో దేశబోయిన మహేశ్వరి 907 మార్కులు, మాలోతుఅంజలి 879 మార్కులు సాధించి కళాశాలకు మంచిపేరు తెచ్చారని ప్రిన్సిపాల్ తెలిపారు. మొదటి సంవత్సరం 42 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు

## ఘనంగా మాస్ లైన్ ఆవిర్భావ దినోత్సవం



*నేరేడుచర్ల ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లో నిఉత్తమ్ పద్మావతి నగర్ లో మాస్ లైన్ పార్టీ ఆవిర్భావన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగానిర్వహించారు డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య పార్టీ జెండా ఎగరవేసి అనంతరం మాట్లాడుతూ మే ఒకటన మేడేకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, రైతు కూలి సంఘం నాయకులు అంబటి బిక్షం, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు చందన బోయిన లక్ష్మి ్మ, వేమునూరు పావని, పిఓడబ్ల్యు నియోజకవర్గ ఉపాధ్యక్షులు సయాద్ రేష్మ, పిడిఎస్సి నాయకులు నాగుల్, సయ్యద్, పి వై ఎన్ నాయకులు ఉబ్బపల్లి సైదులు, టి యు సి ఐ నాయకులు షేక్ రజాక్, సట్టు నాగేంద్ర,సుమలత,లక్ష ్మమ్మ, మరియమ్మ, బుచ్చమ్మ, నీలమ్మ, పర్వీన్, నాగమణి,అలివేలు, లక్ష ్మయ్య, తాళ్లూరు లక్ష ్మయ్య వెంకటేశ్వర్లు, కిష్టమ్మ,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో, శ్రీసీతారామ ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచే సియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మో హన కృష్ణమా చార్యులు,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిర ణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయి అవార్డులు

*మేళ్లచెరువు ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



మండలంలోని కందిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం జరిగిన అభినందన సభలో ప్రధానో పాధ్యాయులు గంపల అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రీయ ఆవిర్భావ అభియాన్ సూర్యాపేట జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన జిల్లా స్థాయి మ్యాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లాలో ద్వితీయస్థానం సాధించిన 8వ తరగతి విద్యార్థులు కుక్కల చైతన్య,మేరిగ ఇందులను అభినందించి ఆశీర్వదిస్తున్నామని అన్నారు. వీరికి ప్రత్యేక కోచింగ్ ఇచ్చిన సైన్స్ ఉపాధ్యాయు లు షేక్ జాఫర్‌ను అభినందిస్తు న్నామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతుల మీదుగా చైతన్యకు,ఇందుకు అవార్డులు, మెమోంటోలు అందించడం చాలా సంతో షంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సభలో ఉపాధ్యాయులు రోషి రెడ్డి, నాగేశ్వర రావు, మోహన్‌రెడ్డి, కృష్ణకుమారి, బాలరాజు, రాముడు, ఉపేంద్రయ్య, జాఫర్‌తోపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

*..ఆలేరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

మండలం కొలనుపాకకు చెందిన అవివాహిత యువకుడు గజరాజు భాను(20) మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పని చేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం గ్రామ శివారులోని పెంజెరువు వాగువద్ద చింతచెట్టుకు ఉరి వేసుకున్నాడు. చెట్టుకు గుర్తు తెలియని మృతదేహం వేలాడుతున్న విషయాన్ని గమనించినగొర్లకాపరి గ్రామస్తులకు సమాచారం అందిచాడు. అ పోలీసులు మృత దేహాన్ని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రజనీకర్ చెప్పారు ఇతని తల్లి గతంలోనే మృతి చెందగా తండ్రి వేరే గ్రామంలో ఉంటూ కూలిపని చేసుకుంటున్నాడని, ఇతని తమ్ముడు ఉన్నాడని గ్రామస్థులు తెలిపారు

# హుజూర్ నగర్ వార్త

## మజ్జిగ, పెరుగన్నం పంపిణీ

*నేరేడుచర్ల ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు హుజూర్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు జన్మదిన వేడుకలు మంగళవారం నేరేడుచర్ల లో ఘనంగా నిర్వహించారు, బాణసంచా కాల్చి కేక్ కట్ చేశారు, ప్రధాన కూడలి వద్ద మజ్జిగ పెరుగన్నం పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను, అంజి, గోపాల్, మచ్చ పవన్ కళ్యా ణ్, రవి,నాగార్జున, ఇస్తియాక్, గజ్జల కోటేశ్వర రావు,అరుణ్ పాల్గొన్నారు

## బి ఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలి రావాలి




*నేరేడుచర్ల ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

ఈనెల 27న వరంగల్ లో బి ఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రజతోత్సవ సభకు నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి రావాలని బిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్తఒంటెద్దు నరసింహారెడ్డి కోరారు నేరేడుచర్లలో మంగళవారం చలో వరంగల్ గోడ పెయింటింగ్ ప్రదర్శించి న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామము పట్టణం నుండి తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఅర్ ఎస్ మండల పార్టీ అద్యక్షులు అరిబండి సురేష్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు,మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, రాపోలు నవీన్ కుమార్, పల్లెపంగు నాగరాజు,పంగ శ్రీను, ఇనపాలపిచ్చి రెడ్డి, ఇంజమూరి రాజేష్, చిట్యాల శ్రీను, హుస్సేన్, ఆరె సైదులు, భరత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధానోపాధ్యాయుడికి సన్మానం




*నేరేడుచర్ల ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా యడవెల్లి అనంతరెడ్డి పనిచేస్తు 317 జీవోకు సంబంధించి మ్యూచువల్ బదిలీల్లో అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయిన సందర్భంగా స్థానికఎం ఆర్ సి కార్యాలయంలో మంగళవారం పిఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి పిఆర్ టి యు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి కట్టా శ్రీనివాస్ రెడ్డి కందిమల్ల సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ జిల్లా కార్యదర్శి పి శ్రీధర్ మండల నాయకులు మూలగుండ్ల వెంకట్ రెడ్డి పి సంధ్యారాణి బి స్వాతి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# పార్ట్ టైం అధ్యాపకుల నిరవధిక సమ్మె

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 22

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని పార్ట్ టైం అధ్యాపకులు మంగళవారం నుండి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించి ,ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.పార్ట్ టైం అధ్యాపకుల శ్రమ దోపిడి అనేక సంవత్సరాలుగా జరుగుతుందని వారు వాపోయారు.ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 లో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసును పరిగణలోకి తీసుకోలేదు.ఇటు సరి అయిన జీతాలు లేక,అటు సర్వీసు పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల పార్ట్ టైం అధ్యాపకులు రెండు వైపులా నష్టపోవాల్సి వస్తుంది.కాబట్టి ప్రభుత్వం వెంటనే పార్ట్ టైం



అధ్యాపకుల సమస్యలను తీర్చి,వారికి ఉద్యోగ భద్రతకల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డా. మద్దిరాల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దిగి రాకపోతే నిరవధిక సమ్మె కొనసాగుతుందని,జీవో నెంబర్ 21 ని సవరించి పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసును ప్రాధాన్యంలోకి తీసుకోవాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డా.శ్రావ్య, రమేష్,జనరల్ సెక్రటరీ డా. సుధాకర్,వీరస్వామి,అనిత కుమారి,డా.ఇందిరా,డా. కిరణ్ మై,సృజన,డా. మహమ్మద్ షరీఫ్,డా.వనస రామకృష్ణ, వివేక్,అయేషా ,తన్వీర్, అభినవ్, డా.శ్రీనివాస్, డా.నరసింహస్వామి, డా.వెంకటేశ్వర్లు, శ్రీకాంత్,డా. ఆనంద్,డా. రాంబాబు,సైదులు గౌడ్,డా. సైదులు, శ్వేత ,రామస్వామి, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మనం ఆధ్వర్యంలో నగేష్ నేత్ర దానం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 22

మండలంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంద నగేష్ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. మనం స్వచ్ఛంధ సంస్థ వ్యవ్థాపకుడు ధైద నాగరాజు నేత్ర దానం గురించి తెలియజేయడంతో మృతుని కుటుంబ సభ్యులు ఆర్థికంగా లేకపోవచ్చు కానీ నిస్సహాయులకు అందులకు తమ వల్ల కంటి చూపు వస్తుంది అంటే ఎలాంటి సహాయం చేయడానికి అయిన మేము సిద్ధమే అని వారి తమ్ముడు మంద పరశురాం తెలియజేశారు. ఐ డొనేషన్ కౌన్సిలర్ చిరునోముల చంద్ర శేఖర్ కాలనీ వాసుల అందరికీ అవగాహన కల్పించారు. మృతుడి నేత్రాలను టెక్నిషియన్ జానీ సేకరించి, హైద్రాబాద్ లోని డా అగర్వాల్ ఐ బ్యాంక్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సామాజిక



బాధ్యతగా వార్త విలేఖరి బండారు రాంబాబు స్వీకరించి అందరికీ అవగాహన కలిగే విధంగా వివరించారు.స్థానిక ఆర్ఎంపి పాల్వాయి ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.నేత్రదానం చేయడం పట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అడ్వకేట్ కేవీ ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్, మేనేజర్ డాక్టర్ పుల్లారావు, సభ్యులు డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితీష, ఏచూరి శైలజ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ దామర యాదయ్య డాక్టర్ విజయ కుమార్, తదితరులు అభినందించారు. నగేష్ మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి వారు నేత్రదానానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జామాజానికి ఆదర్శంగా నిలిచారని, ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమానికి ముందుకు రావాలని కోరుకున్నారు.

## నగేష్ మృతి పట్ల సంతాపం తెలిపిన నాయకులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 22

నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన మంద నగేష్ అనారో గ్యంతో మృతిచెందగా నికరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## భూభారతిపై అవగాహన కార్యక్రమం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 22

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనముగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టంపై అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం ఉదయం 10:30 గంటలకు పట్టణ కేంద్రంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేయనున్నామని మండల తహశిల్దార్ వెంకటేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఇతర జిల్లా మరియు మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొంటారు.కావున ఇట్టి కార్యక్రమంలో మండలంలోని ప్రజలు,రైతులు,పాత్రికేయులు,ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా అందరూ తప్పనిసరిగా రేపు ఉదయం 10.30 గంటలకు అధిక సంఖ్యలో హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా రెవిన్యూ శాఖ తరపున ఆహ్వానించారు.

## బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడి వాసుదేవ్ నియామకం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 22



నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేడి వాసుదేవ్, రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల అనుసారం బహుజన సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నియమితులయ్యారు. బిఎస్పీ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు నియామక పత్రం అందజేశారు. స్టూడెంట్ యూనియన్ లీడర్ నుంచి జాతీయ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడం విశేషం.గత కొద్ది సంవత్సరాలుగా మేడి వాసుదేవ్ బీఎస్పీ పార్టీ బలోపేతానికి, ఎల్లారెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులుగా, నార్కట్పల్లి మండల కార్యదర్శిగా, నియోజకవర్గ నాయకులుగా, జిల్లా కోశాధికారిగా పార్టీ బలోపేతానికి మహనీయుల మార్గంలో నడుస్తూ, అన్యాయాన్ని ఎదిరిస్తూ, ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తున్న ప్రశ్నించే బహుజన యువ నాయకుడు అని కొనియాడారు.ఈ సందర్భంగా మేడి వాసుదేవ్ మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షులు మందా ప్రభాకర్ తనపై నమ్మకం ఉంచి ప్రధాన కార్యదర్శి బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు మామిడి సైదులులకు, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్, జిల్లా ఇన్చార్జులు కత్తుల కాన్సిరాం, కోడి భీమ్ ప్రసాద్, జిల్లా కమిటీ, క్లిష్ట పరిస్థితిలో తన వెన్నంటే ఉన్న, ఎల్లారెడ్డిగూడెం బహుజన నాయకులు,గాదె వంశీధర్, మేడి అశోక్,సిరిపంగి దిలీప్,పాలే మహేష్,సిరిపంగి భూపాల్ ,నరపాక రాజు,దండు ప్రశాంత్,ఇంద్రకంటి లింగస్వామి, మేడి హరికృష్ణ,మేడి రామలింగయ్య, దండు యల్లయ్య, దండు ప్రసాద్,గాదె శశి,శ్రీశైలం,శ్రీను,నాగిళ్ళ సురేష్,సత్తిష్,వడ్డేపల్లి రాంబాబు,ఎల్లేష్ , ప్రవీణ్,హరి, మహేందర్, స్వామి,పవన్,జితేందర్,సుకెందర్,శివ, సురేష్ ముఖ్యంగా ఎల్లారెడ్డిగూడెం గ్రామ ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేసారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకోవడంతో పాటు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రాజపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

రేణికుంట పి. ఎ. సి. ఎస్. ఆధ్వర్యంలో పుట్టగూడెం వరి ధాన్య0 కొనుగోలు కేంద్రం మంగళవారం ప్రారంభించారు. పిఏసిఎస్ చైర్మన్ చింతల పురి భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, ఎ. ఎం. సి డైరెక్టర్లు సిలివేరు బాలారాజు, మాడోతూ విఠల్ నాయక్, అసిస్టెంట్ రిజిస్టార్ బండి శ్రీనివాస్, నేమిల మహందర్ గౌడ్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, రాములు నాయక్, మాడోతూ లక్ష్మణ్ నాయక్, రైతులు పాలుగోన్నారు.

## జాకారియా స్కూల్ లో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

రాజాపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



రాజాపేట మండలం జాల గ్రామంలో సెంటు జకరయ్య మోడల్ స్కూల్ 25వ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను మంగళ వారం నిర్వహించారు. ఎంఈఓ చందా రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గన్నవరం నరసింహులు, షెడ్యూల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, టీచర్స్, పేరెంట్స్ పాల్గొని విద్యార్థుల భవిష్యత్తు ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షి ంచి మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

రాజాపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



. దూది వెంకటాపురం, సోమరం, లక్ష్మక్కపల్లి గ్రామా లలో మంగళవారం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం జై బాపు! జై జై భీమ్! జై సమ్మిదాన్ అభియాన్ కార్యక్రమము మూడు గ్రామంలో పాదయాత్ర గ్రామశాఖల ఆధ్వర్యంలో కొనసాగింది ఈ కార్యక్రమానికి మండలంలో గల ఎ. ఎం. సి. డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు, మాజీ జడ్పిటిసిలు, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం పేరుతో అక్రమ ఇసుక రవాణా



రాజపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

రాజాపేట మండలం బేగంపేట గ్రామ సమీపంలో నిర్మిస్తున్న బ్రిడ్జి పేరుతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారంటూ బేగంపేట నాయకులు రైతులు తహసీల్దార్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. బ్రిడ్జి కాంట్రాక్టర్లు ఎలాంటి పర్మిషన్ లేకుండా హిటాచి తో ట్రక్కులతో డంపింగ్ చేస్తూ ఇసుక రవాణా చేస్తున్నారని, ఈ విషయం తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా బ్రిడ్జి నిర్మానానికి ఇసుక పర్మిషన్ ఇవ్వలేదని తహసీల్దార్ తెలిపారు. ఈ విషయంపై తహసిల్దార్ వెంటనే స్పందించి అక్రమ ఇసుక దందా నిర్మాణం పై విచారణ జరిపి న్యాయం చేయాలని రైతుల పక్షాన కోరుతున్నట్లు సిబిఐ నాయకులు మూల హరినాథ్ కోరారు.

# భూభారత్ పై అవగాహన సదస్సు కల్పించేందుకు వస్తున్న రెవిన్యూ మంత్రి

## మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి ఎమ్మెల్యే మందుల సామేల్

*నూతనకల్.... ఏప్రిల్ 22 ప్రభాతవార్త...,*

మండల కేంద్రంలో ని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించే భూ భూభారత్ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా ఈ చట్టం తీసుకొచ్చారని ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విచ్చేస్తున్నారని ఈ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్



నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జేన్నారెడ్డి వివేక్ రెడ్డి గుగులోత్ కృష్ణ నాయక్ కళ్లెం కృష్ణారెడ్డి బొడ్డు పెళ్లి అంజయ్య పాల్వాయి నాగరాజు బురెడ్డి సంజీవరెడ్డి చురుకంటి చంద్రారెడ్డి బద్దం వెంకటరెడ్డి నకిరేకంటి వెంకన్న నకిరేకంటి మధు ఎమ్మార్వో శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఏపిఎం రమణాకర్ సిసి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు స్వాగతం పలికిన మండల నాయకులు

*నూతనకల్.. ఏప్రిల్ 22 ప్రభాత వార్త.*

.ఈనెల 27న వరంగల్లు లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభకు నెమ్మికల్ నుండి మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్న ఎడ్లబండ్లకు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు అనంతరం తల్లి తెలంగాణ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ అహర్నిశలు కృషి చేశాడని అన్నారు.బిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలన కాలంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి పేదలకు,రైతులకు, వికలాంగులకు,యువతకు అనేక విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు



శోభన్ బాబు బత్తుల సాయిల్ గౌడ్ మందడి సోమిరెడ్డి చూడి లింగారెడ్డి నర్సింగ్ నాయక్ మొగుళ్ళ వెంకన్న ఉప్పుల వీరు యాదవ్ మల్లికార్జున్ కొత్వాల మహేష్ మల్లారెడ్డి నాగు నాయక్ సంపత్ లింగారెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలి

*తిరుమలగిరి ఏప్రిల్ 22 ప్రభాతవార్త.*



ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికగా అభివృద్ధి సాధించవచ్చు అని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు మండల పరిధిలోనీ తొండ రెవిన్యూ శివారు గ్రామంలో ఏడుదొడ్ల వెంకటరెడ్డి 2022సంవత్సరంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి నూతనంగా మొదటి సారి గెలలు కోసే కార్యక్రమంను మంగళవారం అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థికగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.. ప్రస్తుతం ఆయిల్ పామ్ గెలల ధర టన్ను కు 21000/ రూపాయలు ధర పలుకుతుందన్నారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/ చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనన్నారు. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్నాసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ అధికారిని వి ప్రమిత పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ నల్లగొండ మేనేజర్ ఎన్ రవీందర్ రెడ్డి, జూనియర్ మేనేజర్ శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్,క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, నాగరాజు, భద్రాచలం, రమేష్, కరుణాకర్ రైతులు ఏడుదొడ్ల మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇట్టి వెంకట్ రెడ్డి, వేముల సోమయ్య, సోమనాదం, కారుపోతుల అంజయ్య, కోటి,తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలను తనిఖీ చేసిన తహసిల్దార్

*తిరుమలగిరి ఏప్రిల్ 23 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని తొండ, సిద్ధి సముద్రం ఐకెపి కేంద్రాలను తహసిల్దార్ హరిప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్ర నిర్వాహకుల పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీసీ విజయలక్ష్మి కృ,మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, వివోఏ సంధ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పోలీసుల పేరుతో వాహనాలు తనిఖీ చేస్తే ఫిర్యాదు చేయండి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సాధారణ దుస్తులు ధరించి పోలీసుల పేరు చెప్పి ఎవరైనా వాహనాలు తనిఖీలు చేస్తూ డబ్బులు వసూలు చేసినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పి నరసింహ అన్నారు. పోలీసు సిబ్బంది ఎవరు కూడా సివిల్ డ్రెస్ లో వాహనాలు తనిఖీ చేయరు అన్నారు, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు కాకి యూనిఫామ్ ధరించి వాహనాలు తనిఖీలు చేస్తారని తెలిపారు. సాధారణ డ్రెస్సులో పోలీసులు అంటూ వాహన తనిఖీలు నిర్వహించిన, డబ్బులు, విలువైన వస్తువులు అడిగితే వారు పోలీసులు కాదనే విషయాన్ని గ్రహించి, వెంటనే ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సివిల్ డ్రెస్ లో ఉన్న వారూ వాహనాలను ఆపిన తనిఖీ నిర్వహించిన అప్రమత్తంగా ఉండాలని వెంటనే వారు మోసగాళ్లని తెలుసుకొని ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసులు ఎల్లప్పుడూ యూనిఫామ్ ధరించి రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహిస్తుంటారని వారికి సహకరించాలని సూచించారు.

## సూర్యాపేట వార్త



# రజిత ఉత్సవ సభను విజయవంతం చేయండి



*. తిరుమలగిరి ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం మరియు తిరుమలగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంకెపల్లి రఘునందన్ రెడ్డి సూచన మేరకు ఈ నెల 27న చలో వరంగల్ (ఎల్కతుర్తి)లో జరిగే బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి మండలం నుండి అత్యధిక బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని మరియు బహిరంగ సభ సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు ఆవిష్కరించిన వారిలో సంకేపల్లి నరోత్తంరెడ్డి,షకీల్ పాషా,ఏమోజు రవీందర్,మొడేపు వీరన్న,మాజీ సర్పంచ్ గొలుసుల మల్లయ్య,ఎర్ర శ్రీను,యాకుబ్ నాయక్,కందుకూరు బాబు,పత్తేపురం త్రిశూల్,దయా యాదవ్,గాదరబోయిన యాదగిరి,కోటగిరి నరేష్,పొట్టి ఎల్లయ్య,కన్నెబోయిన సోమన్న,ఎర్ర సుధాకర్,కన్నబోయిన లింగమల్లు,ఈరెంటి యాకస్వామి, ఎర్ర అనిల్,భూతం రవి,గంట సుమంత్,మహేష్,శోభన్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

## ఎండి.జహాంగీర్

*చౌటుప్పల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా సమస్యల సాధనకై ఈ నెల 28న చేపట్టిన సిపిఎం కలెక్టరేట్ పాదయాత్ర మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ కోరారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో మంగళవారం జరిగిన మున్సిపల్, మండల కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఏ సమస్యలను పరిష్కరించలేదన్నారు. పాలకులు మారుతున్నా ప్రజా సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయన్నారు. ప్రాజెక్టుల సాధన కోసం సిపిఎం నిరంతర పోరు జరుపుతుందన్నారు. మహా ధర్నాకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, చీరిక సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, మధుకృష్ణ, తడక మోహన్, బొడ్డు అంజిరెడ్డి, స్వామి, ఆనంద్, అశోక్, శ్రీశైలం, లింగస్వామి, సుదర్శన్, బోయ యాదయ్య, నరేష్, శ్రీను, రాజు, ఈదయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.



# భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ హన్మంతారావు

*చౌటుప్పల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

భూ భారతి చట్టంతో భూ సమస్యలను పరిష్కాం అవుతాయని జిల్లా కలెక్టర్ హనుమంతారావు అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ శేఖర్‌రెడ్డిలతో





కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో పరిష్కారం కాని భూ సమస్యలు నేడు భూ భారతితో పరిష్కారం అయ్యేలా ప్రజా ప్రభుత్వం నూతన చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇక నుంచి భూ సమస్యలు లేని మండలాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఆర్ఓఆర్ చట్టంతో ఇక నుంచి భూ సమస్యలు ఉండవన్నారు. భూ రక్షణ కోసం ఇక నుంచి నిష్ణాతులైన భూ సర్వేయర్‌తో ప్రత్యేక భూ మ్యాప్ తయారు చేయించి పాసు పుస్తకం చివరి పేజిలో జత చేయడం జరుగుతందన్నారు. దీంతో భూమి అమ్మినా.. కొన్నా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావని, ఇక నుంచి ఖబ్జాలకు, ఆక్రమణాలకు గురి కాకుండా భూమికి భద్రత లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా భూ భారతిలో పొందుపర్చిన 23 సెక్షన్లు, 16 రూల్స్‌ను రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. రూపాయి లేకుండా భూ సమస్యలపై నేరుగా రెవిన్యూ అధికారులే తమ ఇండ్ల వద్దకు వచ్చి భూ సమస్యలను పరిష్కరించే దిశగా దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. భూ సమస్యలను పరిష్కరించే విధంగా భూ భారతి చట్టాన్ని రెవిన్యూ అధికారులు అమలు చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి భూమి కోసం తెలంగాణలో ఎన్నో ఉద్యమాలను నిర్వహించినా నేటికీ పరిష్కారం కాలేదన్నారు. భూ భారతితోనైన భూ సమస్యలను పరిష్కారం దిశగా సాగాలన్నారు. సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఏళ్ల నాటి నుంచి భూమిని సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు భూ భారతితోనైనా సమస్యలు పరిష్కరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆ దిశగా రెవిన్యూ అధికారులు పనిచేయాలన్నారు. కాగా అంతకు ముందు భూ భారతి చట్టంను తీసుకరాడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం, మంత్రులు, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు సభా ప్రాంగణం వద్ద పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, తహశీల్దార్ హరిక్రిష్ణ, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ఎంఎఓ ముత్యాల నాగరాజు, ఎంపిడిఓ సందీప్, ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, బొంగు జంగయ్యాగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, గుండు మల్లయ్యాగౌడ్, మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలు అన్నారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో డి.నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం మార్టెక్ యార్డుకు తీసుకురావడం కంటే ముందు రైతులు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. సరైన ధాన్యం తీసుకరావడంతో కాంటాలు వేగవంతంగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. రైతులు కేంద్రాల నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్



చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, బోయ వెంకట్, ఎండి.గౌస్‌ఖాన్, మాజీ సర్పంచు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, సురుగు రాజమ్మ, వరకాంతం జంగారెడ్డి, పన్నాల రాజిరెడ్డి, సుర్కంటి మోహన్‌రెడ్డి, రమేస్, శ్రీనివాస్, లింగస్వామి, గణేష్, మైసయ్య, సాలయ్య, సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, లింగస్వామి, సుధాకర్, ఎఈఓ పి.వెంకటేష్, కార్యదర్శి వై.రమేష్, ఇంచార్జీలు అనిల్, మంజుల తదితరులున్నారు.

## కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

### ఎండి.జహాంగీర్

*చౌటుప్పల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా సమస్యల సాధనకై ఈ నెల 28న చేపట్టిన సిపిఎం కలెక్టరేట్ పాదయాత్ర మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ కోరారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో మంగళవారం జరిగిన మున్సిపల్, మండల కమిటీల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఏ సమస్యలను పరిష్కరించలేదన్నారు. పాలకులు మారుతున్నా ప్రజా సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయన్నారు. ప్రాజెక్టుల సాధన కోసం సిపిఎం నిరంతర పోరు జరుపుతుందన్నారు. మహా ధర్నాకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, చీరిక సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, మధుకృష్ణ, తడక మోహన్, బొడ్డు అంజిరెడ్డి, స్వామి, ఆనంద్, అశోక్, శ్రీశైలం, లింగస్వామి, సుదర్శన్, బోయ యాదయ్య, నరేష్, శ్రీను, రాజు, ఈదయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

*తిరుమలగిరి ఏప్రిల్ 22 ప్రభాతవార్త.*

తిరుమలగిరి ప్రాథమిక పాఠశాల లో మంగళవారం నాడు జరిగిన పాఠశాల వార్షికోత్సవానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ విద్య తోనే ప్రగతి సాధించవచ్చునని ఆయన తెలిపారు తిరుమలగిరి మండలంలో విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపినారు. ప్రాథమిక పాఠశాల తిరుమల నందు అన్ని రకాల మోలిక సౌకర్యాలు కల్పించడం కోసం కలెక్టర్ తో మరియు జిల్లా విద్యాధికారితో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపినారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మండలానికి ఒక ఇంగ్లీష్ చెప్పే టీచర్ను పెట్టి ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ ట్యూషన్ చెప్పిస్తారని ఆయన అన్నారు అతనికి ఇచ్చే జీతం నా జీవితంలో నుండే ఖర్చు చేస్తానని ఆయన అన్నారు. ప్రవేటు పాఠశాలలకు దీటుగా ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్య అందించి ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటాలని ఆయన సూచించారు దానికోసం ఏ అవసరానికి నా దగ్గరికి వచ్చిన నా సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి ఎల్సోజు చామంతి నరేష్ , పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ , మండల విద్యాధికారి ఐ శాంతయ్య , పాఠశాల కమిటీ చైర్మన్ కొంపల్లి ఉమా రాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కసిరెడ్డి అశోక్ రెడ్డి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిహెచ్. కవిత , కె సత్తిరెడ్డి , ఎన్ వెంకట్రామనర్సయ్య , బి సౌమ్యబాయి , టి.గిరి , టీ రవీందర్ విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రాలు 3,4,5,6,11 కేంద్రాల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ టి.శోభారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో చిన్నారులకు అందించాల్సిన సేవలను వివరించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవడంతోనే పుట్టిన బిడ్డలు సమతుల్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడి టీచర్లు ఎన్.సంధ్యారాణి, రూహిన్, ఐలమ్మ, పార్వతమ్మ, తల్లులు, గర్భిణీ స్త్రీలు తదితరులున్నారు.

## చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

*చౌటుప్పల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని 18వ వార్డులోని హనుమాన్‌నగర్‌లో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్‌లతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్‌ను జనాభాకు అనుగునంగా అభివృద్ధి చేయడం కోసం కాంగ్రెస్ సర్కార్ నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, చెరుకు రాము, బాబు శ్రీకాంత్, లింగాచారి, గోవర్ధన్‌చారి, గుర్రం వెంటకేశం, మధు, బొజ్జ రాజు, కాలనీ వాసులు తదితరులున్నారు.

## ఇంటర్‌లో సత్తా చాటిన గరుకుల విద్యార్థినీలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలతలోని విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో సత్తాను చాటారు. పాఠశాలకు చెందిన ద్వితీయ సం.రం ఎంపిసి విభాగంలో జె.ఉషాశ్రీ 994/1000, పి.శిరీష 988/1000, సాయి వర్షిత 987/1000 మార్కులు సాధించి సత్తా చాటారు. బైపిసి విభాగంలో సిరినయన 991/1000, సింధు భార్గవి 989/1000, శ్రావణి 988/1000 మార్కులు సాధించారు. అదే విధంగా మొదటి సం.రం ఎంపిసి విభాగంలో కె.వైష్ణవి 468/480, ఎం.శ్రీజ 467/470 సాధించగా, బైపిసిలో మనీష 433/440, దీక్షిత 433/440, సారిక 432/440 మార్కులు సాధించి గురుకుల విద్యార్థినీలు మరోసారి సత్తా చాటారు. కాగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీలను కళాశాల ప్రిన్సిపల్ సరోజమ్మ, గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి రమణకుమార్‌లు అభినందించారు.

# భూమిలేని పేదలందరికీ ఆత్మీయ భరోసా అందించాలి

:వేములపల్లి, ఏప్రిల్ 22(ప్రభాతవార్త,



భరోసా కింద భూమిలేని పేదలందరికీ 12,500 రూ!!లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం రోజున వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూకేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాని నిర్వీర్యం చేస్తూ, పథకం లేకుండా చేయడంలో భాగంగా ఈ సంవత్సరం బడ్జెట్లో నిదులు తగ్గిస్తూ వస్తున్నారు సంవత్సరానికి 2,5 లక్షల కోట్ల రూపాయల కేటాయించాల్సిన నిధులను 2025 సంవత్సరాలను గాను కేవలం 73వేల కోట్లు మాత్రమే కేటాయించారు. వంద రోజులు జరగవలసిన కరువు పనులు సగం రోజులు కూడా జరుగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మోదీ ప్రధాని కార్పొరేట్ శక్తులు కట్టవలసిన 16 లక్షల కోట్ల రూపాయలు రద్దు చేయడం దుర్మార్గమైన చర్య మరోవైపు లాభాలు వచ్చే ఐదు లక్షల కోట్ల విలువ గలిగిన పరిశ్రమలను కారు చౌకగా కట్టబెడుతున్నారు మరోవైపు రాష్ట్రం ప్రభుత్వం , ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం అయ్యింది అర్హత కలిగిన ప్రజలందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని ఖాళీ స్థలాల వారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఇల్లు ఆత్మీయ భరోసా పథకం అందరికి అందించాలని రాష్ట్ర ప్రభుత్వాని, డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు జిల్లా సహాయ కార్యదర్శి పెంట మల్ల సుకన్య, ఉపాధి కూలీల సంఘం గ్రామ అధ్యక్షులు బొంత పుల్లయ్య కార్యదర్శి బంటు పద్మ నాయకులు బొడ్డు పద్మ. పల్లపు రాములు .కోల లచ్చయ్య. మచ్చ అంజయ్య. గడ్డం యుగంధర్. బంటు శ్రీను. పి వెంకన్న. తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:




పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్యా బోధనతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పలు సౌకర్యాలను పొందేందుకు అందరి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల పటిష్ట త చేయాలని ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. ముందస్తు బ డిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలల ప్రాధామ్యా లను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రతి వార్డును వ్యక్తిగతంగా దత్తత తీసుకొని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రేరణ కల్పించాలన్నారు. ఉదయం 7 గంటల నుండి 9:30 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో మన ఊరిలో ప్రభుత్వ పాఠశాలల ను పరిరక్షి ంచుకుందాం అనే స్ఫూర్తితో విద్యావంతులు, మేధావులు, విశ్రాంత ఉద్యోగులు, యువత, స్వయం సహాయక మహిళలు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు వ్యక్తిగత ప్రోత్సా నందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఠాకూర్ యశోద భాయి, ఆషారాణి, లక్ష్మయ్య రామారావు, మల్లారెడ్డి, సైదులు, మో తిలాల్, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య తదితరులు

# నివాళులర్పించిన ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



మునగాల పోలీస్ స్టేషన్ పరిధి ముకుందాపురం వద్ద జాతీయ రహదారి 65 పై రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ రాంబాబు భౌతికకాయానికి సూర్యాపేట పట్టణ ప్రభుత్వ హాస్పిటల్ లో ఎస్పీ నరసింహ పూలమాలవేసి పోలీస్ శాఖ తరపున ఘనంగా నివాళులర్పించారు, రాంబాబు మరణించడం చాలా బాధాకరం అన్నారు. దహన సంస్కారాల నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాంబాబు కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా, పోలీసు శాఖ ద్వారా రావలసిన అన్ని రకాల ఆర్థిక తోడ్పాట్లను, ప్రభుత్వ సహాయంతో అందించే కారుణ్య నియామక ఉద్యోగం త్వరగా వచ్చేలా కృషి చేస్తాం అన్నారు.పోలీసు సిబ్బంది విధులు నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలి, విధులలో అలసిపోతే కాస్త విశ్రాంతి తీసుకోవాలని, విశ్రాంతి అనంతరం ప్రయాణాలు చేయడం మంచిదని అన్నారు. రాత్రి వేళ సొంత వాహనాలపై ప్రయాణం చేయకపోవడం మంచిది అన్నారు. పోలీసు సిబ్బంది అందరూ సాలరీ బ్యాంక్ అకౌంట్ కు పోలీస్ సాలరీ ప్యాకేజీ తీసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, పోలీసు సిబ్బంది, మృతుని బంధువులు ఉన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



అడ్డగూడూరు,ఏప్రిల్ 22 ప్రభాత వార్త:

సమాజంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఎంఈఓ నర్ర సబిత అన్నారు. మంగళవారం అడ్డగూడూరు పట్టణంలోని రఘురామ ఫంక్షన్ హాల్లో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు, పిఆర్టిఈయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుదగాని యాదగిరి గౌడ్ పదవీ విరమణ సన్మాన సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. యాదగిరి దంపతులను దంపతులను పిఆర్టిఈయూ నాయకులు, ఆయన తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు, రాజకీయ నాయకులు ఘనంగా సన్మానించారు.

# సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

అడ్డగూడూరు, ఏప్రిల్ 22 ప్రభాత వార్త:

మంగళవారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అడ్డగూడూరు సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. రెండవ సంవత్సరం బైపిసి విభాగంలో మహేశ్వరి అనే విద్యార్థి 1000 మార్కుల గాను 986 , ఎంపీసీ విభాగంలో నిఖిత 1000 మార్కులకు 961 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో కోమలి 470 మార్కులకు 454, బైపీసీలో శివాని అనే విద్యార్థిని 440 మార్కులకు 396 సాధించారు. రెండవ సంవత్సరం ఎంపీసీలో 100!!, బైపీసీలో 95!! ప్రథమ సంవత్సరం బైపీసీలో 100!!, ఎంపీసీలో 81.5!! ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ వీణా తెలిపారు.

# రజతోత్సవ సభకు గులాబీ సైన్యం కదలి రావాలి

తుంగతుర్తి. ఏప్రిల్ 22. ప్రభాతవార్త.



27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గులాబీ సైన్యం లక్షలాదిగా కదలిరావాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు 25సంవత్సరాల అభివృద్ధి సాధించిన ఘనత విజన్ ఉన్న నాయకుడు కెసిఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అమలు కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు ప్రజలు కష్టాలు చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి దశ దిశ చూపిన ఘనత కేసీఆర్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్ట్, ఉచిత కరెంటు, పింఛన్లు, ప్రతి గ్రామంలో స్మశానవాటికలు నిర్మాణం చేపట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం హౌరా అనిపించిన ఘనత కేసీఆర్ కి దక్కిందని కొనియాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొందేలా కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 27న వరంగల్ లో జరగనున్న రజతోత్సవ బహిరంగ సభకు స్వచ్ఛందంగా నాయకులు, కార్యకర్తలు పాల్గొని బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, దొంగరి శ్రీను, దుర్గయ్య గౌడ్, గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్, గోపగాని శ్రీను, గోపగాని రమేష్ గౌడ్, గోపగాని వెంకన్న, నల్లబెల్లి వెంకటేష్, ఉప్పుల నాగమల్లు, బొజ్జ సాయి కిరణ్, కొండగడుపుల వెంకటేష్, పూర్ణనాయక్, విజ్జు నాయక్, శ్రీకాంత్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు భువనగిరి నుండి భారీగా తరలాలి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త

:యాదాద్రి భువనగిరి బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం మండలశాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భువనగిరి నియోజకవర్గం నుండి దాదాపు పది నుండి 12 వేల మంది గులాబీ దండు కదులుతోందని, సభకు వచ్చే ప్రజలు ప్రతి బస్సులో ఎంతమంది ఉన్నారు వారి పేర్లతో నోట్ చేసుకొని సభ ప్రాంగణానికి ముందుగా చేరుకోవడానికి ప్రయత్నించాలని, సభకు వెళ్లే రోజు ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి సభకు బయలుదేరాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ 420 హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తి చేయలేదని కెసిఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కి సంవత్సర కాలంలోనే వ్యతిరేకత వచ్చిందని ప్రజలంతా మళ్ళీ సీఎం గా కేసీఆర్ ని చూడాలనుకుంటున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కెసిఆర్ సీఎం అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ జెడ్పిటిసి సుబ్బూరి బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీ నారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బల్మూరి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతుల నాయక్, మాజీ జెడ్పిటిసి సందేల సుధాకర్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు,సిల్వేరు యేసు కంకల కిష్టయ్య జమ్ముల రమేష్ గౌరారం నరేష్ ఎనబోయిన సత్యనారాయణ నర్రా చంద్రశేఖర్ మాజీ సర్పంచ్లు కటిక జంగయ్య, చిన్నం మల్లికార్జున్, బొమ్మకరపు సురేష్, పడాల వెంకటేష్, కడమంచి ప్రభాకర్, కస్తూరి శ్రీశైలం, ఈర్ల కృష్ణ, మద్ది బుచ్చిరెడ్డి, పురుషోత్త రెడ్డి నాయక్, మంజు నాయక్, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీరో ఫైర్ యాక్సిడెంట్‌తో పని చేయాలి

**నందనముడి శ్రీనివాసరావు**

*మేళ్లచెరువు ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన అగ్నిమాపక నియంత్రణ ముగింపు వారోత్సవాల సభలో పా ్లంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు అంతా ఈ సంవత్సరం జీరో ఫైర్ యాక ్సిడెంట్‌తో శ్రద్ధగా పనిచేయాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా సూత్రాలను, అన్ని రకాల జాగ్రత్తలను శ్రద్దగా పాటించాలని, కాలనీలోగల నివాసగృహాలలో మహిళలు, చిన్నారులు గ్యాస్ వాడకంలో అనేక జాగ్రత్తలు పా టించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా నివాస గృహాలలో కూడా శ్రద్ధగా భద్రతను పాటించాలని కోరారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించా రు. అగ్ని ప్రమాదాల నివారణ గురించి నిర్వహించిన వా ్యసరచన, డ్రాయింగ్, వకృత్వ ఉపన్యాసములు, వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అ ందజేశారు. ఈ కార్య క్రమాలలో పరిశ్రమ అధికారులు శ్రీరాం, లక్ష్మయ్యతోపాటు అన్ని విభాగాల అధికారులు,

## భూభారతితో అధికారాల వికేంద్రీకరణ

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



భూ భారతి చట్టం 2025 ను అమలు పర్చటం ద్వారా అధికారులు వికేంద్రికరణ జరుగుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణం సుమంగళి పంక్షన్ హాల్, పెన్ పహాడ్ పంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ గీతాలాపన చేసిన తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో భూ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలుసుకునేందుకే ప్రజలకి చట్టం పై అవగాహన కల్పిస్తున్నామని 23 మండలాలలో సదస్సు లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్య కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ) నియమించబోతున్నారని దీనితో గ్రామ స్థాయి లో ప్రభుత్వ భూములకి రక్షణ ఏర్పడుతుందని అన్నారు. భూ భారతి చట్టం 2025 ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తర్వాత ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం లో భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు. సెక్షన్ 13 ద్వారా గ్రామ రెవిన్యూ రికార్డులు గతంలో రికార్డులు జమబంది చేసే వారని ధరణి లో రద్దు చేసారని ఇప్పుడు ప్రతి సంవత్సరం గ్రామ లెక్కలలో మ్యుటేషన్ జరిగిన ప్రతి సారి మార్పులు జరుగుతాయి. సెక్షన్ 5 ద్వారా వ్యవసాయ భూముల కొనుగోలు, గిఫ్ట్, తనఖ బదిలీ లు, బాగపంపకాలు ద్వారా తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి మ్యుటేషన్ చేసి హకులు రికార్డులలో నమోదు చేసి పాస్ పుస్తకం జారీ చేస్తారు. స్లాట్ బుకింగ్ సామాన్యులు కూడా బుక్ చేసే విధంగా ఈ చట్టం రూపొందించారని అన్నారు. వారస్నత్వగా వచ్చిన భూములు పౌతి చేసేటప్పుడు కుటుంబ సభ్యులకి నోటీసులు జారీ చేసి వారం వెయిటింగ్ పీరియడ్ ఉంటుందని ఈ సమయంలో కుటుంబ సభ్యులు అభ్యంతరాలు చేయవచ్చు అని ఏమి అభ్యంతరాలు లేకపోతే తహసీల్దార్ మ్యుటేషన్ చేస్తారని ఒకవేళ తహసీల్దార్ మ్యుటేషన్ చేయకపోతే 30 రోజులలో ఆటోమేటిక్ గా డీముడ్ మ్యుటేషన్ జరుగుతుందని తెలిపారు. సెక్షన్ 8 ద్వారా సివిల్ రెవిన్యూ కోర్ట్, లోక్ అదాలత్ అసైన్మెంట్, 38 ఈ, 13 బి, ఓ ఆర్ సి, సేల్ సర్టిపికెట్ మొదలగు వాటి గురించి ఆర్ డీ ఓ కి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సెక్షన్ 6 ద్వారా సాదా బైనమా ద్వారా క్రమబద్దికరణ 2014 జూన్ 2 కంటే ముందు సాదా కాగీతం ద్వారా కొనుగోలు చేసిన వారు భూమి పై 12 సం. లు కబ్జా లో ఉండి 2020 అక్టోబర్ లో ధరఖాస్తు చేసుకున్న వారు ఆర్ డీ ఓ విచారణ చేసి ప్రస్తుత స్టాంప్ డ్యూటీ చెల్లించి హక్కుల రికార్డ్ లో నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారు. తహసీల్దార్ లు చేసిన మ్యుటేషన్ లపై ఆర్ డీ ఓ కి, ఆర్ డి ఓ చేసిన మ్యుటేషన్ లపై కలెక్టర్ కి అప్పీల్ చేసుకోవచ్చు అని తెలిపారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదు కోర్ట్ లను ఆశ్రయించాల్సిందే. భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి కలెక్టర్ వివరించారు. ఈ చట్టంలో. రైతుల భూమి రికార్డులలో భద్రంగా ఉంటుందని, ప్రజలు కోర్ట్ లు చుట్టూ తిరగకుండా అప్పీల్ వ్యవస్థ రూపొదించరని తెలిపారు.. ఈ సమావేశం లో ఆర్ డి ఓ వేణుమాధవ రావు, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, లాల్ నాయక్, ఎంపిడిఓ లు బాలకృష్ణ రెడ్డి, వెంకటేశ్వర్లు,, పి ఎ సి ఎస్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని గుర్రం తండా గ్రామం వద్ద ఐకెపి వారు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈరోజు జరిగిన సంఘటన పై కలెక్టర్ స్పందిస్తూ ఐకెపి వారు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం నుండి రైతులు తాసిల్దార్ గాని ఏపిఎం కి గాని ఇతర ఏ జిల్లా అధికారికి తమ సమస్యను తెలపలేదని కలెక్టర్ పేరుక్కోన్నారు, తదుపరి కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు మరెక్కడ పునరావృతం కావద్దని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చివేముల తాసిల్దార్ క్రిష్ణయ్య, ఏవో వెంకటేశ్వర్లు, సెంటర్ ఇన్చార్జి కోటేశ్వరి, ఏపిఎం సైదయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత

*బీబీనగర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*




భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. మండలంలోని పెద్దపలుగు తండాలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రజాధనాన్ని దోచుకుని దాచుకుందన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరకంటి సత్తి రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు అక్బర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ్ రెడ్డి, సామల ప్రవీణ్ రెడ్డి, రవి, రాజేందర్ నాయక్, రాములు నాయక్ , రాజు నాయక్ , వినోద్ నాయక్, రాజు నాయక్ , బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఈనెల 30 లోపు దరఖాస్తు ల విచారణ పూర్తి చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అధనపు కలెక్టర్ పి.రాంబాబు పాల్గొన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.




గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సు లు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాసులు, నియోజకవర్గ స్పెషల్ అధికారులు కోదాడ సతీష్ కుమార్, హుజుర్నగర్ డిటిడిఓ శంకర్ , సూర్యాపేట యస్సి కార్పొరే షన్ ఇడి శ్రీనివాస్ నాయక్ , తుంగతుర్తి డిపిఓ యాదగిరి , హౌసంగ్ పిడి ధర్మా రెడ్డి, సం బంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ట్రాన్స్ఫార్మర్ గద్దె నిర్మాణానికి ఆర్థిక సహాయం

*బీబీనగర్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



కొండమడుగు గ్రామంలో వేసవికాలం లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం కోసం ప్రాథమిక పాఠశాల సమీపంలో నూతనంగా ట్రాన్స్ఫార్మ్ ఏర్పాటు కోసం గద్దె నిర్మాణం చేసేందుకు విద్యుత్ అధికారులు గ్రామానికి చెందిన వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి కోరడంతో వెంటనే నిర్మాణం చేయించారు. విద్యుత్ అధికారులు గద్యపై నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భాషబోయిన పెంటయ్యా, బీబీనగర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ వాకిటి సంజీవ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు బండమిది జంగయ్య, మాజీ వార్డు సభ్యులు పంజల రమేష్ గౌడ్, కొండమడుగు లైన్మెన్, జేఎల్ఎం మహేష్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్,, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పంజల ఆంజనేయులు గౌడ్, మాజీ వార్డు సభ్యులు పెంటబోయిన రాము, బొబ్బిలి అంజయ్య, ఏనుగు ప్రతాప్ రెడ్డి, ఏర్పుల ప్రేమరాజ్ , గుజ్జ ముత్యాలు, మంద భాస్కర్, గంజి సాయి, ఏర్కాలి వేణు, బొడ్డు భాస్కర్, బండమీది భరత్ తదితరులు పాల్గొన్నారు.

## 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి

*బీబీనగర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



:కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా కమిటి సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. 8 గంటలు ఉన్న కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి పరోక్షంగా యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని, కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాల సమస్యలపై ఏనాడు పట్టించుకోని మోదీ ప్రభుత్వం వారి ఆప్త మిత్రులైన కార్పొరేట్ లకు మాత్రం నేటికి 16 లక్షల 35 వేలకోట్లు కోట్లు రూపాయలు మాఫీ చేసిందని విమర్శించారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐ యన్ టి యు సి, హెచ్ యం యస్, ఐఎఫ్టీయు లాంటి జాతీయ కార్మిక సంఘాలు టి ఆర్ యస్ కె వి లాంటి రాష్ట్ర కార్మిక సంఘాలు సైతం వివిధ రాష్ట్రాల యూనియన్ లు సైతం ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ గా కందాడి దేవేందర్ రెడ్డి తో పాటు 11 మందిని కమిటి సభ్యులుగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు గాడి శ్రీనివాస్ , పొట్ట యాదమ్మ , మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీను , ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు యస్ డి ఉమర్, నాయకులు బాలయ్య , సురేష్ , చంద్రయ్య , లింగస్వామి , వాల్య తదితరులు పాల్గొన్నారు.

## భారాస సభను జయప్రదం చేయాలి

*అడ్డగూడూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*



వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27 జరిగే భారాస 25వ వార్షికోత్సవ సభకు పార్టీ శ్రేణులు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. అనంతరం సభ గోడ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ సింగిల్ విండో పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, నాయకులుపూలపల్లి జనార్దన్ రెడ్డి, నాగులపెల్లి దేవగిరి, మందుల కిరణ్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం పేదలకు వరం దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోనే అమలు

### భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి

*రామన్నపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం పేదలకు వరం లాంటిదని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో బుడిగ జంగాల కాలనీలో కళ్లెం లక్ష్మమ్మ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సన్నబియ్యంతో వండిన భోజనాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇతర అధికారులతో కలిసి బంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పథకంతో నేడు పేదవాళ్ల ముఖంలో ఆనందం చూస్తున్నట్లు, మోడల్ హౌస్ ఇందిరమ్మ ఇల్లు నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మమ్మకు మంజూరు చేయనున్నట్లు, ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం గృహ నిర్మాణానికి అయ్యే ఖర్చులకు గాను ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి 50 వేలను అందివ్వగా, ఎమ్మెల్యే వేముల వీరేశం 20వేల రూపాయలను, అలాగే జిల్లా కలెక్టర్ హనుమంతరావు పదివేల రూపాయలను లక్ష్మమ్మ కుటుంబానికి అందించారు. వీరి వెంట తాసిల్దార్ లాల్ బహదూర్, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, ఎండి రెహాన్, గోదాసు శిరీష పృథ్వీరాజ్, ఏంటి అక్రమ్, వనం చంద్రశేఖర్, ఎండి జమీరుద్దీన్, రామిని రమేష్, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, ఎండి నాసర్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలన:

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మోడల్ హౌస్ నిర్మాణ పనులను తహసిల్దార్ వి. లావణ్య పరిశీలించారు. మంగళ వారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. పనులు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సఫియోద్దీన్ ఆర్ఐ మల్లికార్జున్, నూనె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ రమేష్ రాథోడ్ కు నివాళులు


*తిరుమలగిరి ఏప్రిల్ 22 ప్రభాతవార్త.*



తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న, హెడ్ కానిస్టేబుల్ డి రమేష్ రాథోడ్, హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ ఈనెల 13న అకాల మరణం పొందాడు మంగళవారం నాడు తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో, అతని పెద్ద కర్మ సందర్భంగా, అతని మృతికి సంతాపంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు. ఏఎస్ఐ నికోలస్ నరసయ్య హెడ్ కానిస్టేబుల్ వెంకన్న కానిస్టేబుల్ హరిబాబు సైదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్పులు సాధించిన నాగార్జున విద్యార్థులు

*నూతనకల్... ఏప్రిల్ 22 ప్రభాతవార్త...*



ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్పులు. ర్యాంకులు రావడంతో మంగళవారం నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుర్రం యాదగిరి సౌమ్య మదిన్ రామన్న తదితరులు పాల గొన్నారు

## ఇంటర్ ఫలితాలలో మోడల్ హవా

*తిరుమలగిరి ఏప్రిల్ 22 ప్రభాతవార్త.*





మంగళవారం నాడు ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సర పరీక్షలలో తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అనంతారం మరియు కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. మోడల్ స్కూల్ లో ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఎంపీసీ విభాగంలో ఆర్.కా!!వ్య 957/1000, హేమ ప్రకాష్ 946/1000, వి. ప్రదీక్ష 916/1000, ఏ. రోహిత్ 880/1000. అదేవిధంగా బైపీసీ విభాగంలో ఎస్. భవాని 954/1000, ఎం. రేష్మ 951/1000, సుమన శ్రీ!! 892/1000, ఎం మనిషా!! 873/1000. సిఈసి!! విభాగంలో బి. అంజలి 791/1000, సిహెచ్ వ!!ర్ష 736/1000.!! మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దకోలా సంజీవ్ కుమార్!! మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఇంత మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

*తుంగతుర్తి. ఏప్రిల్ 22.ప్రభాతవార్త.*

పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో మరణించిన డేగవత్ రమేష్ రాథోడ్ కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. మంగళవారం తుంగతుర్తిలో రమేష్ రాథోడ్ స్నేహితులు వారి కుటుంబ సభ్యులను కలిసి రూ.38వేల ఆర్థిక సాయం అందించి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పెండెం శ్రీనివాస్, కటకం ఉప్పలయ్యా, కునియత్ నవీన్, అంబటి శ్రీను, నాగమణి, లక్ష్మీ ్ర, ప్రమీల, ఉస్మాన్, ఆకారపు భాస్కర్, దేవేందర్, నాగయ్యా, ముత్తయ్యా, బ్రహ్మాచారి, శ్రీరాములు, సత్యనారాయణ, విద్యాసాగర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*




భువనగిరి పట్టణ కేంద్రంలోని మద్ది నర్సింహారెడ్డి గార్డెన్ లో జరిగిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 8 వ వార్షికోత్సవ మహాసభలో మండల వైద్యులు పాల్గొని ఆడపిల్ల అమ్మని కాపాడుకుందాం అనే నినాదంతో భారీ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బిఎల్ నారాయణ గౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్ మాట్లాడుతూ ఆర్ఎంపి , పిఎంపిల గుర్తింపు కై పోరాటం తప్పదన్నారు. ప్రభుత్వం ఐఎంఏ వారి మాటలు వినకుండా గ్రామీణ వైద్యులకు అండగా ప్రభుత్వం ఉండాలని కోరారు. టిఎంసి దాడులను ఇప్పటికైనా ఆపాలని, ఆ దాడుల వలన గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు భయభ్రాంతులకు గురై ఎవరైనా ప్రాణాలు కోల్పోతే అది టిఎంసి, ఐఎంఏ వారే మృతుని కుటుంబాలకు బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామీణ వైద్యులను అక్కున చేర్చుకొని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్, జిల్లా నాయకులు అంబటి రాజయ్య , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు అలెపు ప్రసాద్ , మండల ప్రచార కార్యదర్శులు మస్కు నరేందర్, గుర్రం మల్లేష్, సుశ్రుత గ్రామీణ వైద్యులు ఉపేందర్, అచ్చయ్య,అత్రి,అశోక్, శ్రీనివాస్, ఎల్లారెడ్డి, దేవదాస్, శ్రీనివాస్, మచ్చగిరి, శ్యామ్ బాబు, శ్రవణ్ కుమార్, నరేష్, స్వామి, నాగరాజు, నరహరి, రాజు, రాజ్ కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

*అడ్డగూడూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*



బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ సబిత అన్నారు. మంగళవారం డి.రేపాక గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించి పాఠశాల ఆవరణంలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సుముఖత వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల వెంకటయ్య, వినోద తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 22 ప్రభాతవాం*

ౖ :పాడి రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి మండలంలోని హన్మాపురం, వడపర్తి గ్రామాల్లోని మదర్ డైరీ, విజయ డైరీల పాల కేంద్రాల వద్ద మంగళవారం రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, తక్షణమే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టాల పేరుతో మదర్ డైరీ సంస్థ యొక్క ఆస్తులను విక్రయించొద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేనా ఇచ్చి మదర్ డైరీ ని ఆదుకోవాలని కోరారు. సబ్సిడీపై పాడిగేదెలకు దాణ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. పాడి గేదెలకు, పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా మొత్తాన్ని చెల్లించాలని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఆలేరులో జరిగే రాష్ట్ర సదస్సులో పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ దయ్యాల నరసింహ, రైతు సంఘం నాయకులు గజ్జి మహేష్, ముద్దం కొమురయ్య, జాన బాలకృష్ణ, సోమ వెంకటేష్, పిట్టల మల్లేశం, పన్నాల నర్సి రెడ్డి, ఉడుత జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపీల సేవలను గుర్తించి ఆదుకుంటాం

### ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త*

:గ్రామాల్లో పనిచేసే ఆర్ఎంపీల సేవలను గుర్తించి అన్ని విధాలుగా




ఆదుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు అన్నారు. భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎమ్మెన్నార్ గార్డెన్ లో మంగళవారం సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా ఎనిమిదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆలేరు, భువనగిరి ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఆర్ఎంపీలకు ప్రభుత్వ పరంగా వాళ్ల విలువలను కాపాడతామని అన్నారు. ఎక్కడైనా ఆర్ఎంపీల అవసరం ఉన్నచో వారిని ప్రభుత్వం గుర్తించి వారి సేవలను వినియోగించుకుంటామని అన్నారు. మా తల్లిదండ్రులు కూడా ఆర్.ఎం.పి వద్దనే వైద్యం చేయించుకునే వారని అనుభవంతో పాటు గ్రామాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలను అప్పటి మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గుర్తించి వారికి 428 జీవో ఇచ్చి ట్రైనింగ్ ఇప్పించడం జరిగిందని అన్నారు. కానీ అన్నివార్య కారణాలవల్ల కొందరు మాత్రమే ట్రైనింగ్ చేశారని, అప్పటినుండి గత పది సంవత్సరాల లో బిఆర్ఎస్ గవర్నమెంట్ ఆర్ఎంపీల కోసం ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోలేదని, వారికి ట్రైనింగ్ ఇవ్వకపోగా వారిపై దాడులు చేయించడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో ఉన్నటువంటి 50 వేల మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన జీవో ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం దృశ్య ఆర్ఎంపీలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి ట్రైనింగ్ ఇచ్చే విధంగా మేము కృషి చేస్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో ఆర్ఎంపీలకు ప్రాముఖ్యం కల్పిస్తామని, పల్లె దవాఖానాల్లో వారికి ప్రాముఖ్యం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హనుమంతరావు, రాష్ట్ర అధ్యక్షుడు నేతి రాజేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు, కట్ట అశోక్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్ ,సహాయ కార్యదర్శి సుధాకర్ ,నరసింహ, నర్సింగరావు, విశ్వనాథం, వెంకటేశం గౌడ్ ,పెండెం రవి ,వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లోనే పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి:

### టి.ఎస్.యు.టి.ఎఫ్

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*



వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టడంతో పాటు పెండింగ్ బిల్లులు, డీఏలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి కొణతం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల కమిటీ సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొణతం శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పదోన్నతులు జీరో సర్వీస్ తో బదిలీలు చేపట్టాలని, ఈ కుబేర్ లో వున్నా పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, అలాగే పెండింగ్ లో ఉన్న 5 డి.ఏ లను ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆరూరు ఎల్లయ్య, దొడ్డి. రవి, కోశాధికారి గడ్డమిది శ్రీను, సీనియర్ నాయకులు కట్ట రమేష్, దడిపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*



మండలంలోని ఖప్రాయపల్లి గ్రామంలో దొంతరబోయిన వెంకమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. బిఆరెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబాని పరామర్శించి కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు కొంగరి మైసయ్య, ప్రధాన కార్యదర్శి గదగాని ముత్యం, బీయారెస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి నూనెముంతల విజయ్ కుమార్, దోనాల వీరారెడ్డి, ఆకిరెడ్డి శ్రవణ్, పోరెండ్ల శెట్టియ్య, దయ్యాల నర్సింహా, జిల్లాల శ్రీను, కోట ఉపేందర్, బీసు రమేష్, రషీద్, పరిమెల నర్సింహా, బీసు మల్లేష్, రాములు, గాధగాని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మశాల కమిటీ చైర్మన్ గా మంచికంటి కృష్ణ మూర్తి నియామక పత్రం అందజేసిన స్థానిక ఎమ్మెల్యే

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణం లోని ధర్మశాల కమిటీ చైర్మన్ గా మంచికంటి కృష్ణ మూర్తిని నియమిస్తూ స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం నియామక పత్రం అందజేశారు.కమిటీ సభ్యులు గా బేలీదే ఆనంద్,జాలూరు కృష్ణ మూర్తి,కుకడపు సంతోష్ కుమార్,రంగా పద్మావతి లను నియమిస్తూ ఉత్తరుల జారీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ధర్మ శాల అభివృద్ధి కి కమిటీ కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ చిస్తి, పోత్నక్ ప్రమోద్ కుమార్, పాల్గొన్నారు

